# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 15, నవంబర్ 2023 8 పేజీలు


## ఎన్నికల నిర్వహణకు అవసరమైన పోలింగ్ సిబ్బందిని కేటాయించాలి




2లో...

# నరకయాతనలో నర్సింగ్ విద్యార్థులు

- ఐఎన్‌సీ ఇచ్చిన సడలింపు సైతం యూనివర్సిటీ బేఖాతర్
- 2వేల మేనేజ్‌మెంట్ కోటా సీట్లు భర్తీ కాని వైనం
- మేనేజ్‌మెంట్ కోటా సీట్లను కూడా వర్తింపజేయాలని అభ్యర్థన
- గిరిజన, గ్రామీణ, పేద విద్యార్థులకు న్యాయం చేయాలని ఆవేదన

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 112 నర్సింగ్ కళాశాలలు 6500 మంది విద్యార్థులకు నర్సింగ్ విద్యను అందిస్తున్నాయి. వాటిలో 21 ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు 1,500ల మంది విద్యార్థులకు, 91 ప్రైవేటు అన్ ఎయిడెడ్ కళాశాలలు 5వేల మంది విద్యార్థులకు నర్సింగ్ విద్యను అందిస్తున్నాయి. కన్వీనర్ కోటా సీట్లను యూనివర్సిటీ ద్వారా ప్రవేశాలు కల్పిస్తుంటారు. అదేవిధంగా మేనేజ్‌మెంట్ కోటా సీట్లను నర్సింగ్ కళాశాల యాజమాన్యాలు భర్తీ చేస్తాయి.

2లో..



## ఎన్నికల ప్రచారం ఏదైనా 24 గంటల ముందు

# అనుమతి తప్పనిసరి



2లో..

### కేంద్ర ఎన్నికల జిల్లా పోలీస్ అబ్జర్వర్ ఎ.సతీష్ గణేష్

**కరీంనగర్ ప్రభాతవార్త:** అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో భాగంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల ప్రచారం కోసం ఎన్నికల అధికారుల అనుమతి తప్పనిసరిగా పొందాల్సిందేనని కేంద్ర ఎన్నికల జిల్లా పోలీస్ అబ్జర్వర్ ఎ.సతీష్ గణేష్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, సాధారణ, వ్యవ, పోలీస్ పరిశీలకులు జిల్లాలోని వివిధ రాజకీయా పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలు, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఎవరైనసరే, వారి ఎన్నికల ప్రచారం కొరకు వాహనం, మైక్‌ల ఏర్పాటు, బహిరంగ సభ నిర్వహించిన, ఇంటింటి ప్రచారంను ఒక వ్యక్తి నిర్వహించిన ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తప్పనిసరిగా 24 గంటల ముందు ఎన్నికల అధికారుల అనుమతిని తప్పనిసరిగా పొందాల్సిందేనని స్పష్టం చేశారు.

## పోలీసు స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ



2లో..

## ప్రతి ఓటరుకు ఓటు స్లిప్పు అందేలా

# కట్టుదిట్టమైన కార్యాచరణ

### రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్పు అందేలా కట్టుదిట్టమైన కార్యాచరణను జిల్లాలో అమలు చేయాలని రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి ఆయన, ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి వెబ్ క్యాస్టింగ్ నిర్వహణ, ఓటరు స్లిప్పుల పంపిణీపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు.

2లో..



# నరకయాతనలో నర్సింగ్ విద్యార్థులు

మొదటి పేజి తురువాయి..

వీటిలో ప్రస్తుతం కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ నిబంధనలు విద్యార్థులకు ఇబ్బంది కల్పిస్తూ, 2వేల మేనేజ్‌మెంట్ కోటా సీట్లు భర్తీ కాలేదు. ఖాళీగా ఉన్నాయి. కావున ఇండియన్ నర్సింగ్ కౌన్సిలింగ్ సర్క్యూలర్ ప్రకారం కన్వీనర్ కోటా సీట్ల లాగానే మేనేజ్‌మెంట్ కోటా సీట్లను కూడా సున్నా ఎంసెట్ లేదా నీట్ క్వాలిఫికేషన్ ప్రకారం భర్తీ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్రంలోని నర్సింగ్ చదివే విద్యార్థులు కోరుతున్నారు. గత 10 సంవత్సరాలుగా విద్యార్థులు ఇంటర్ (బైపీసీ)లో సాధించిన మార్కుల ఆధారంగా కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వరంగల్ వారు బీఎస్‌సీ నర్సింగ్ అడ్మిషన్‌లు నిర్వహిస్తున్నారు. కానీ ఈ సంవత్సరం ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ (ఐఎన్‌సీ) మార్గదర్శకాల ప్రకారం విశ్వ విద్యాలయం అడ్మిషన్ సిస్టంను మార్చింది. కన్వీనర్ కేటగిరికి ఎంసెట్ 63000 వరకు ర్యాంకు, మేనేజ్‌మెంట్ కేటగిరికి నీట్ పరీక్ష ర్యాంకు ప్రవేశపెట్టింది. మార్చిన నిబంధనల ప్రకారం ఈ సంవత్సరం అక్టోబర్ 17న రెండు వెబ్ కౌన్సిలింగ్‌లు నిర్వహించగా 3వేల సీట్లు భర్తీ చేయబడ్డాయి. అర్హత కలిగిన విద్యార్థుల కొరత కారణంగా 3,500ల సీట్లు మిగిలినవి. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, పంజాబ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలలో అడ్మిషన్ ప్రమాణాలను సడలించి ప్రవేశ పరీక్షలలో 0 శాతం పర్సంటైల్ విద్యార్థులకు ప్రవేశ అర్హత కల్పించగా తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు అన్యాయంపై ఆందోళనకు దిగిన సందర్భంగాలు సైతం లేకపోలేదు. అడ్మిషన్ ప్రమాణాలను సడలించాలని అభ్యర్థించారు. నర్సింగ్ కళాశాలల విద్యార్థులు, నర్సింగ్ కళాశాలల మేనేజ్‌మెంట్‌ల అభ్యర్థనతో ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ నవంబర్ 07 ప్రవేశ ప్రమాణాలను సడలించింది. అర్హత పరీక్షకు హాజరైన 0 శాతం పర్సంటైల్ విద్యార్థులకు బీఎస్‌సీ నర్సింగ్ కోర్సు కన్వీనర్ మేనేజ్‌మెంట్ కోటగిరికి అడ్మిషన్ ప్రవేశంకు విద్యార్థులను అనుమతించింది. అదేరోజున ఈ నెల 7న కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వారు కొత్త సర్క్యూలర్‌ను విడుదల చేస్తూ కన్వీనర్ కోటా సీట్ల వారికి మాత్రమే అడ్మిషన్ నిబంధనలను సడలించి 0 శాతం పర్సంటైల్ ఎంసెట్/నీట్ అర్హతను కల్పిస్తూ విద్యార్థులకు బీఎస్సీ నర్సింగ్ ప్రవేశమునకు అనుమతి ఇచ్చి, మేనేజ్‌మెంట్ క్యాటగిరి కోటా సీట్ల నిబంధనలను సవరించలేదు, ప్రవేశమునకు అనుమతి ఇవ్వలేదు. ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ ఇచ్చిన సడలింపును యూనివర్సిటీ వారు మేనేజ్‌మెంట్ కేటగిరి పాటించలేదు. మేనేజ్‌మెంట్ కోటాలో ప్రవేశం కోరుతున్న 2వేల మంది నర్సింగ్ విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది. కనుక కన్వీనర్ కోటాలో కేఎన్‌ఆర్ యూనివర్సిటీ సడలించిన నిబంధనలను మేనేజ్‌మెంట్ కోటా సీట్లను కూడా వర్తింపజేసి ఈ విద్యా సంవత్సరమును కాపాడి గిరిజన గ్రామీణ పేద విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

# ఎన్నికల ప్రచారం ఏదైన 24 గంటల ముందు అనుమతి తప్పనిసరి





మొదటి పేజి తురువాయి..

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు గాని, జిల్లా ఎన్నికల అధికారికి గాని తెలియపరుచవచ్చని తెలిపారు. అదే విధంగా ఎన్నికల నిబంధనలను పాటించడం లేదని, నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్లు గురిస్తే అందుకు సంబంధించిన వీడియోను, ఫోటోను వాట్సప్ ద్వారా లేదా సంక్షిప్త సందేశం(ఇంగ్లీష్, హిందీ) రూపంలో పోలీస్ వ్యయ పరిశీలకులు ఏ.సతీష్ గణేష్ 9455717500, జనరల్ అబ్జర్వర్లు డాక్టర్ సి.ఆర్.ప్రసన్న 9846442277, ఎం.ఆర్.రవికుమార్ 9148374888, వ్యవ పరిశీలకులు శివ్ శంకర్ 8977073453, చిట్టే యోగేష్ సుగ్దే 8977073451 నెంబర్‌లకు తెలియజేయాలని కోరారు. ఫిర్యాదును పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఫిర్యాదుదారుల పేరు, వివరాలను గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు. సర్వీస్ ఓటర్లు, ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వారి ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కల్పించడం జరుగుతుందని తెలిపారు. విదేశాలలో విద్యా, ఉద్యోగం కొరకు వెళ్లిన వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం లేదని, వారు పోలింగ్ రోజు నేరుగా వారి పోలింగ్ కేంద్రానికి వెళ్లి మాత్రమే వారి ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, నిజాయితిగా, శాంతిపూర్వకంగా నిర్వహించడంతో పాటు ఓటింగ్ శాతాన్ని పెంచడంలో భాగంగా ఎన్నికల సంఘం జారీ చేసే ఆదేశాలను అందరూ తప్పకపాటించాల్సిందేనని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి మాట్లాడుతూ.. జిల్లాలో ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాల్సిందేనని, పార్టీల ప్రచారాల అనుమతులను సువిధ పోర్టల్ ద్వారా గాని ఆయా రిటర్నింగ్ అధికారులకు రాతపూర్వకంగా అందించిన వాటిని స్వీకరించి అదేరోజు వాటిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఫ్రీ ఆండ్ ఫేయిర్ ఎన్నికలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అదేవిధంగా బెల్ట్ షాపులను మూసివేయడం జరిగిందని, ఇంకా ఎక్కడైన బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నట్లు గాని, ఎన్నికల నిబంధనలను ఉలంఘించినట్లు గుర్తిస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ అబ్జర్వర్లు డాక్టస్ సి.ఆర్.ప్రసన్న, ఎంఆర్.రవికుమార్, వ్యయపరిశీలకులు శివ్ శంకర్, చిట్టే యోగేష్ సుగే, చొప్పదండి, కరీంనగర్ ఆర్‌ఓలు ప్రఫుల్ దేశాయ్, మహేశ్వర్, డిఆర్‌ఓ పవన్ కుమార్, జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ రావు, తానాజీ, బిఎస్పి పార్టీ ప్రతినిధి సిరిసిల్ల అంజయ్య, బీజేపీ పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, బండ రమణ రెడ్డి, సిపిఐ(ఎం) మిల్కూరి వాసుదేవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎం.మోహన చారి, ఎంఐఎం పార్టీ ప్రతినిధి అబ్బాస్ సమీ, బీఆర్‌ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, టీడీపీ పార్టీ ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

# న్నికల నిర్వహణకు అవసరమైన పోలింగ్ సిబ్బందిని కేటాయింపు

మొదటి పేజి తురువాయి..




**- రెండవ రాండమైజేషన్ పూర్తి**

**- జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** శాసన సభ ఎన్నికల నిర్వహణకు అవసరమైన పోలింగ్ సిబ్బంది కేటాయింపులకు రెండవ రాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తెలిపారు.మంగళవారం రోజున కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో పోలింగ్ సిబ్బంది రెండవ రాండమైనేషన్ పరిశీలకులు,రిటర్నింగ్ అదికారుల సమక్షంలో నిర్వహించారు.జిల్లాలోని కోరుట్ల పరిధిలోని 262,జగిత్యాల పరిధిలోని 254,ధర్మపురి పరిధిలోని 216,చొప్పదండి పరిధిలోని 108,వేములవాడ పరిధిలోని 90 పోలింగ్ కేంద్రాలకు అవసరమైన 4472 మంది అధికారులు,సిబ్బందిని నియమిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఇందులో 1118 మంది ప్రిసైడింగ్ అధికారులు,1118 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు,2236 మంది ఇతర పోలింగ్ సిబ్బంది (ఒపిఓ)లను నియమిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు రాజీవ్ రంజన్ మీనా,హెచ్.బసవ రాజేంద్ర,వివేకానందసింగ్,శీల్ ఆశిష్,అదనపు కలెక్టర్లు బిఎస్ లత,దివాకర్,ఆర్డీవోలు,నరసింహమూర్తి,రాజేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఓటరుకు స్లిప్పు అందేలా

# కట్టుదిట్టమైన కార్యాచరణ

మొదటి పేజి తురువాయి..






ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహణకు సంబంధించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని, దీనికి అవసరమైన మేర యంత్రాంగం సిద్ధం చేసుకోవాలని, స్థానికంగా అందుబాటులో ఉండే కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న యువతను వెబ్ క్యాస్టింగ్ కోసం వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఓటరు స్లిపుప్పలు అందలేదని, గతంలో అనేక ఫిర్యాదుల ఉన్నాయని, వీటి నివారణ కోసం ఎన్నికల కమీషన్ ముందస్తుగా ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించిందని, పోలింగ్ కేంద్రాల వారిగా ఓటరు స్లిప్పుల ముద్రణ చేసి, వాటి పంపిణీ పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మంథని అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి భూపాలపల్లి జిల్లాలో ఉన్న మండలాలకు ములుగు జిల్లా అని ముద్రణ జరిగిందని, అదేవిధంగా పోలింగ్ సమయం సైతం ఉదయం 7 నుంచి సాయంత్రం 5గంటల వరకు అని ముద్రించారని, దీనిని సవరించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఈడిఎం కవిత, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# పోలీసు స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

**కథలాపూర్, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌ను జగిత్యాల జిల్లా ఎస్పీ సంప్రీత్‌సింగ్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్, స్టేషన్ రైటర్, ఎస్‌హెచ్‌ఓ, లాకప్ రూం, 5ఎస్ అమలు తీరును పరిశీలించారు. పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న నేరస్తుల, రౌడీ షీటర్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీసు స్టేషన్ పరిధిలో ఫ్లాగ్‌మార్చ్, రూట్ మార్చ్‌లు నిర్వహించి, ఓటర్లకు భద్రత భావాన్ని కల్పించాలన్నారు. సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీసుస్టేషన్‌లో ఉన్న సిబ్బందికి పలు సలహాలు, సూచనలిచ్చారు. గతంలో ఎన్నికల సమయంలో జరిగిన గొడవలు, అల్లర్లు సృష్టించి, ప్రజలను భయబ్రాంతులకు గురి చేసి, ఓటర్లను ప్రభావితం చేసే ఎన్నికల నేరుస్తులపై, రౌడీ షీటర్లపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలన్నారు. వారిని సంబంధిత అధికారులు ముందు బైండోవర్ చేయాలని, వారి కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట డీఎస్పీ రవీంద్రరెడ్డి, సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై కిరణ్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.



# పారమిత విద్యాసంస్థలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:



కరీంనగర్‌లోని పారమిత ఉన్నత పాఠశాల, పారమిత హెరిటేజ్ పాఠశాల, ఎక్స్పోరిక పాఠశాల, ఐరీష్ వరల్డ్ స్కూల్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు నయనానందకరంగా నిర్వహించారు. ఈ వేడుకలను పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఈ.ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు, విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఈ.ప్రసాదరావు మాట్లాడుతూ.. అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ అమ్మూల్యమైన వరం అని, అభం శుభం తెలియని ఆ పసి మనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులు అని, అందుకు సూచకంగా ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలలో బాలల దినోత్సవ వేడుకలు జరుపుకుంటారని, అలాగే మన దేశంలోనూ భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున ఈ ఉత్సవం బాలల దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా నెహ్రూకు పిల్లలకు ఉన్న బాంధవ్యాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా పారమిత విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వియుఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, రితేష్ మెహత, శ్రీకర్, శర్మిష్ట కవిత, ప్రోగ్రామ్ హెడ్ గోపికృష్ణ, తిరుపతిరావు, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఆచీవర్స్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కరీంనగర్ కోతి రాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా పాఠాలను బోధించి ఎంతో ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులు బాలల దినోత్సవం యొక్క ప్రాముఖ్యత గురించి తమ గీతాలు, పాటలు, ఉపన్యాసాలతో వివరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. బాలల దినోత్సవం యొక్క విశిష్టతను వివరించి బాలల దినోత్సవం యొక్క పుట్టుకను గురించి తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం విద్యార్థులలో అవగాహన పెంపొందించడానికి బాలల దినోత్సవం యొక్క ప్రాముఖ్యత తెలియజేయడానికి స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా మంగళవారం ప్రారంభ వేడుకలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



మంగళవారం ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా ఉత్తర తెలంగాణలోనే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలో, అత్యాధునిక గుండె సంబంధిత వైద్య సేవలకు ప్రసిద్ధిగాంచిన అపోలో హాస్పిటల్ హైదరాబాద్ వారి అనుబంధ సంస్థ అయిన అపోలో రీచ్ హాస్పిటల్ కరీంనగర్‌లో గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో అత్యంత వైభవంగా కరీంనగర్ రన్నర్స్ అండ్ స్కేటర్స్ వారి భాగస్వామ్యంతో అవగాహన సదస్సు, ఉచిత వైద్య శిబిరం, వ్యాయామం యొక్క ప్రాధాన్యతలు తెలియజేస్తూ ఒక కిలోమీటర్ పరుగు పందెం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అపోలో రీచ్ హాస్పిటల్ యాజమాన్యం, ఉద్యోగులు డాక్టర్ బృందమైన డాక్టర్ చంద్రశేఖర్ ఎండి.ఫిజీషియన్, డాక్టర్ తిరునాథర్ ఎండి ఫిజిషియన్, డాక్టర్ అనిల్ మూల్పూర్ కార్డియో తోరాసిక్ సర్జన్, డాక్టర్ సుబ్రత కుమార్ సురేన్ న్యూరో సర్జన్, ఆర్ఎంఓ డాక్టర్ వాసు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది పైగా వాకర్స్‌కు, సాధారణ ప్రజానీకానికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. మధుమేహ వ్యాధికి సంబంధించి తీసుకోవాల్సిన నివారణ చర్యలు అవలంబించాల్సిన అత్యున్నతమైన జీవన విధానాన్ని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు సవివరంగా ప్రజానీకానికి తెలియజేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ పరిపాలకులు డాక్టర్ ఎస్.నాగ సతీష్ మాట్లాడుతూ.. చికిత్స కన్నా నివారణ వ్యాధి సంక్రమించడంలో ఎంతో తోడ్పడుతుందని అట్టి నినాదంతో అపోలో హాస్పిటల్, కరీంనగర్ వివిధ రకాలైన ముందస్తు వ్యాధి నిర్ధారణ హెల్త్ ప్యాకేజీలు ప్రజానీకానికి అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం పరుచుకొని భయంకరమైన ప్రాణాంతకమైన వ్యాధుల నుండి కాపాడుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్, భగత్ నగర్ రెడ్డి అసోసియేషన్ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని వారి వంతుగా సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వ్యాయామం యొక్క ప్రాధాన్యత ఈ సందర్భంగా తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించిన అపోలో రీచ్ హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# కోటగుళ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు

### -రాష్ట్ర పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాములు నాయక్

### -కోటగుళ్ళు, రెడ్డి గుడి పరిశీలన

భూపాలపల్లి(గణపురం), నవంబర్ 14, ప్రభాతవార్త

గణపురం మండలకేంద్రంలో కాకతీయులు నిర్మించిన శ్రీ భవనాల సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ, రెడ్డి గుడిల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాములు నాయక్ అన్నారు. మంగళవారం ఆయన కోటగుళ్ల సముదాయాన్ని రెడ్డి గుడులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ..కాకతీయులు నిర్మించిన ఆలయాలను పరిశీలించి వాటి అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఆలయాల పునరుద్ధరణకు నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. ఆయన వెంట వరంగల్ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లు నాయక్ అన్నారు.

# నేరాలు-దారుణాలు



## అదుపు తప్పి బోల్తా పడ్డ కారు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామ శివారులో టిఎస్ 23 జి 1969 అనే కారు మంగళవారం రాత్రి అదుపు తప్పి బోల్తా పడింది. కారులో డ్రైవర్‌తోపాటు ఒక మహిళ ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. వేములవాడ రూరల్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన వాహనంగా పోలీసులు గుర్తించారు. సంఘటన స్థలాన్ని చందుర్తి ఎస్ఐ సిరిసిల్ల అశోక్ సందర్శించి, ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. కారులో ప్రయాణిస్తున్న వారు సురక్షితంగా ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు వీల్‌చైర్ సౌకర్యాలు

మహబూబాబాద్, నవంబర్14, ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో దివ్యాంగు లకు వీల్‌చైర్ ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు. మంగళ వారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న డోర్నకల్, మహబూబాబాద్ రెండు నియోజకవర్గాల్లో 348 లోకేషన్‌లలో 539పోలింగ్ స్టేషన్‌లు ఉన్నాయన్నారు. 348లోకేషన్‌లలో 348 వీల్‌చైర్‌లు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఈ నెల 25లోపుగా తహశీల్దార్లు, అంగన్వాడీ సూపర్వైజర్ల ఆధ్వర్యంలో ప్రతి మండల కార్యాలయాలు, మున్సిపాలిటీలకు వీల్‌చైర్స్ పంపించనున్నట్లు తెలిపారు. వీల్‌చైర్స్ సహాయకులుగా 17సంవత్సరాలు ఉండి పార్టీలకు అతీతంగా సేవా దృక్పధంతో ఉన్న యువకులను మాత్రమే వాలంటీర్స్‌గా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 30న పోలింగ్‌ను దృష్టిలో పెట్టుకొని పోలింగ్ కేంద్రాల వారిగా 348 లోకేషన్‌లలో వినియోగించేందుకు పాఠశాలల్లో వీల్‌చైర్స్ అందు బాటులో ఉంచు తామన్నారు. ముందుగా ప్రతి పోలింగ్ కేంద్రంలో వీల్‌చైర్స్‌తో ట్రైల్‌రన్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమా వేశంలో జిల్లా మహిళ శిశుసంక్షేమశాఖ అధికారిని వరలక్ష్మి, తహశీల్దారు అశోక్‌కుమార్, సిడిపిఓలు శిరీష, డెబోరా తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలి..

### -సహకార జండా ఆవిష్కరించిన సిఇఓ ఎడ్ల సతీష్

కాటారం, నవంబర్ 14, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం అఖిల భారత సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సొసైటీ సిబ్బంది ఆధ్వర్యంలో సిఇఓ ఎడ్ల సతీష్ సహకార జండాను ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరూ సహకార సంఘాల బోలపేతం కోసం కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

కాటారం, నవంబర్ 14, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల వివేకానంద ఉన్నత పాఠశాలలో చాచా నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు జాతీయ నాయకులు అయిన మహాత్మాగాంధీగా కోల ఈశ్వర్, నెహ్రూగానజీగా ముకుంద్, సోఫియాన్ ఆజాద్ చంద్రశేఖర్‌గా అజిత్, డా.అంబేద్కర్‌గా కార్తీక్, చాకలి ఐలమ్మగా ధనమంజుల తులసీలు అలరించారు. ఈసందర్భంగా శ్రీవిద్య, మోనిక, యశ్విత, వైష్ణవి నెహ్రూ జీవిత విశేషాలను వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ వందన మాట్లాడుతూ..నేటి విద్యార్థులే రేపటి జాతి నిర్మాతలని, చక్కటి క్రమశిక్షణతో విద్యను నేర్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. వేషాధరణలో పాల్గొన్న వారికి బహుమతులను అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు



మాట్లాడుతూ..నెహ్రూ చాలా గొప్ప దేశభక్తుడని, దార్శనికుడని నెహ్రూ సేవలను కొనియాడారు. నేటి విద్యార్థులు ఇష్టపడి చదివి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, పాఠశాలకు, దేశానికి మంచి పేరు తేవాలని ఆశీర్వదించారు. కార్యక్రమానికి వ్యాఖ్యతగా ఉపాధ్యాయురాలు గోపిక వ్యవహరించారు. పాల్గొన్న విద్యార్థులందరికీ మరోమారు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ

# నేటి బాలలే రేపటి పౌరులు..

**-మాంటిస్సోరి పాఠశాల డైరెక్టర్ కామిడి వెంకట్ రెడ్డి**

**-మాంటిస్సోరిలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు**

కాటారం, నవంబర్ 14, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా సంస్కృతిక కార్యక్రమాలను, క్రీడలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాఠశాల డైరెక్టర్ కామిడి వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడారు. నేటి బాలలే రేపటి పౌరులు అని కావున విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని అన్ని అంశాల పట్ల అవగాహన కలిగి ఉండి ఉత్తమ



పౌరులుగా ఎదగాలని సందేశాన్నిచ్చారు. పాఠశాల ప్రధానానవార్యులు సునీష్ మాట్లాడుతూ..విద్యార్థులను సంస్కృతిక, క్రీడోత్సవాలలో పాల్గొని శారీరక మానసిక ఉల్లాసాన్ని పొందాలని సూచించారు. ఈకార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు,

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

కేసముద్రంరూరల్, నవంబర్ 14, ప్రభాతవార్త



జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా మండలంలోని పలు పాఠశాలల్లో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని కల్వల గ్రామంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పాఠశాల హెచ్ఎం బండారు నరేందర్ మాట్లాడుతూ నెహ్రూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఆ తర్వాత భారత ప్రధానిగా చేసిన సేవలను కొనియాడారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

భూపాలపల్లి(గణపురం), నవంబర్ 14, ప్రభాతవార్త



మండలకేంద్రంలోని శ్రీ నారాయణ పాఠశాలలో జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని పాఠశాలలో ఘనంగా నిర్వ హించారు. పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయ వృత్తిలో పాల్గొని స్వయం పాలనా దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. విద్యానర్థులు విద్యాశాఖ మంత్రి, జిల్లా కలెక్టర్, డీఈఓ, ఎంఈఓ, డాక్టర్, లాయర్, ఎంపిడిఓ ఒక్కొక్క పాత్రలో విద్యార్థులు నిమగ్నమై వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులంతా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు యాజమాన్యం బహుమతులు, స్వీట్లు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అనిశెట్టి భానుచందర్ స్రవంతి, డైరెక్టర్ రవి, పాల్గొన్నారు.

## ఘనంగా సహకార వారోత్సవాలు

మహాముత్తారం, నవంబర్ 14, ప్రభాతవార్త



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాముత్తారం ఆధ్వర్యంలో సహకార వారోత్సవాల సందర్భంగా మంగళవారం సిఇఒ మార్క శ్రీధర్ చేతుల మీదుగా సహకార జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహినంచారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ సిఈఓ చందా శ్రీనివాస్, క్లర్క్ పురుషోత్తం మేడి, కంప్యూటర్ ఆపరేటర్ రాంశెట్టి సదానందం, అటెండర్ పుట్ట బాపు తదితరులు పాల్గొన్నారు.

## యామన్‌పల్లి పాఠశాలకు బీరువా బహుకరణ



మహాముత్తారం, నవంబర్ 14, ప్రభాతవార్త

మహాముత్తారం మండలకేంద్రానికి చెందిన జిల్లెల్ల సమ్మిరెడ్డి మండలంలోని ఎంపిఎస్ యామన్‌పల్లి పాఠశాలకు రూ.6వేల విలువ చేసే బీరువాను బహుకరించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.తిరుపతి పేర్కొన్నారు. ప్రస్తుతం సమ్మిరెడ్డి అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నారని, విద్యారంగం పట్ల తనకున్న అభిరుచిని ఈరూపంలో బహుకరించారని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్ విజయ్ కుమార్, బి.మంజుల తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందించిన జిల్లా జడ్జి

ములుగు, నవంబర్ 14, ప్రభాతవార్త :



జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ములుగు వారిచే నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల ములుగు విద్యార్థులకు జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి పివిపి శివ జ్యోతి, సీనియర్ సివిల్ జడ్జి టి. మాధవి, జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్లు బద్దం సుదర్శన్ రెడ్డి, అర్షం రాజు, గుల్లపెల్లి సాంబయ్య, జిల్లా లీగల్ సర్వీసెస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిసి సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా దేవేందర్

ములుగు, నవంబర్ 14, ప్రభాతవార్త :



బీసీ సమాజ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ములుగు జిల్లా కుమ్మర సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ ఆశాడపు దేవేందర్ ప్రజాపతిని నియామకమనయ్యారు. ఈ మేరకు హైదరాబాద్ లోని బీసీ సమాజ్ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు సంగెం సూర్యారావు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు సాధించే దిశగా బీసీలను ఏకతాటిపై తీసుకువచ్చి చైతన్య పరుస్తానని

## ఆదర్శలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**-స్వయంపాల, ఫ్యాషన్ పరేడ్‌లతో అలరించిన విద్యార్థులు**



కాటారం, నవంబర్ 14, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలు విద్యార్థుల ఆనందో త్సాహల మధ్య మంగళవారం ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా జవహర్‌లాల నెహ్రూ చిత్రపటానికి స్కూల్ ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్‌రావులు పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాలలో విద్యార్థులే టీచర్ల అవతారంతో స్వయంపాలన చేసి చిన్నారులకు పాఠాలను బోధించారు. అనంతరం విద్యార్థుల ఫ్యాషన్ పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**-మహాముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు**

**-కేజీబివిలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు**



మహాముత్తారం, నవంబర్ 14, ప్రభాతవార్త

విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మహాముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ చాచా జన్మదినం సందర్భంగా మహాముత్తారం కేజీబివి పాఠశాలలో బాలల దినోత్సవం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ పెద్ది ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని, కావున విద్యార్థులు ఇష్టంగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక టార్గెట్ పెట్టుకొని కష్టపడి చదవాలని అన్నారు. తమ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉంటే అందరి కన్నా ఎక్కువ సంతోషపడేది ఉపాధ్యాయులే అని అన్నారు. ఈసందర్భంగా పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు

## ప్రారంభమైన కార్తీకం

**- మార్మోగిన ఓంకారం**

పరకాల, నవంబర్ 14, ప్రభాతవార్త

భోళాశంకరునిగా, భక్తుల కోర్కెలు తీర్చే ఐశ్వర్యప్రధాతగా పూజలందుకునే పరమశివునికి అత్యంత ప్రీతికరమైన కార్తీకమాసం వచ్చేసింది. మంగళవారం నుంచి 30 రోజుల పాటు శివనామస్మరణలు మార్మోగిపోతాయి. మాంసాహారానికి దూరంగా మితాహారం భుసిస్తూ దైవ నామస్మరణలతో భక్తులు, ఈ నెల రోజుల శాకాహారంతోనే కాలం గడుపుతారు. ఆలయాల్లో సాయంత్రమే ఆకాశదీపాలు వెలిగించారు. పరనకాల డివిజన్ అంతా మంగళవారం కార్తీకమాస పూజలు ప్రారంభమయ్యాయి.న



అక్కడ నుంచి శివాలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు చేస్తారు. మహిళలు, ఉసిరి చెట్ల క్రింద ఆవు నేతి దీపాలు వెలిగించారు. ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. అన్ని శివాలయాల్లో సాయంత్రం ఆకాశదీపాలు వెలిగించారు. ఓంకార నాదంతో శైవక్షేత్రాలు మార్మోగాయి. డివిజన్ వ్యాప్తంగా ఆధ్యాత్మికత ఉట్టిపడింది. హరహర మహాదేవ, ఓం నమశ్శివాయ అన్న భక్తుల నినాదాలతో జిల్లా మార్మోగిపోయింది.

**మహాఅన్నదానం....**

శ్రీ కుంకుమేశ్వరస్వామి ఆలయంలో మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ బండి రాణి సదానందం దంపతులు ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మంగళవారం నుండి కార్తీక మాసం పూర్తయ్యే వరకు ప్రతి రోజు ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ జయపాల్‌రెడ్డి, మజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, దర్మకర్తల మండలి అర్చకులు, కోమాళ్ళపల్లి నాగభూషణశర్మ, ఆలయ

# ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్లో ఘనంగా న్యాయ సేవల అవగాహన సదస్సు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :






విద్యార్థులకు న్యాయ శాస్త్రం పట్ల కనీస అవగాహన ఉండడంలో పాటు వాటిలోని విషయాల పట్ల శ్రద్ధ వహించి అమలు పరచడం ద్వారా ఉత్తమమైన జీవితాన్ని గడపడంలో పాటు మంచి గుర్తింపు లభిస్తుందని ప్రసాద్ న్యాయమూర్తి లీగల్ సర్వీస్ అధికారి,కార్యదర్శి సబ్‌జైల్ డాక్టర్ రాజగోపాల్‌చారి డైరెక్టర్ లోకదార,ఇతర న్యాయమూర్తులతో కలిసి జగిత్యాల శివవీధిలోని ఆల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో నిర్వహించి నటువంటి న్యాయ సేవ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచి నైతిక విలువల పట్ల అవగాహన కల్పించడంతో పాటు వాటిని ఏవిధంగా పాటించాలో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులు ఎటువంటి రక్షణ సహాయం అవసరం లేదని వారికి వారే రక్షించుకునే సామర్థ్యం ఉన్నారని, విద్యా ర్థులకు చక్కటి క్రమశిక్షణతో విధేయతతో వెలగడం చాలా మంచి పరిమాణం అని భవిష్యత్తు అభివృద్ధికి తోడ్పడుతుందని చెప్పారు. విద్యార్థుల భవి ష్యత్తుపై అహర్నిశలు కృషి చేస్తూ విద్యారంగానికి వన్నెతెచ్చినటువంటి రాష్ట్రంలో విద్యారంగంలో అగ్రగామిగా చేస్తున్న డాక్టర్ వి.నరేం ధర్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో చంద్రమోహన్, న్యాయవాది విజయలక్ష్మి,న్యాయవాది సతీష్, న్యాయవాది పాఠశాల ప్రిన్సిపల్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయం ప్రారంభం

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండలం,కమలాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు హైదరాబాద్‌కు చెందిన వసంత టూల్స్ వారి విరాళంతో ఏర్పాటు చేసిన లైబ్రరీని స్థానిక ఎంఈవో బత్తుల భూమయ్య ప్రారంభించారు.పాఠశాల ఉపాధ్యాయుడు గొల్లపల్లి గణేష్ తమ పాఠశాల విద్యార్థుల కోసం ఏదైనా సాయం చేయాలని వసంత టూల్స్ కోరగా రేణుక దయానంద రెడ్డి స్పందించి రూ.11 వేల వ్యయంతో ఓ బీరువాతో పాటు కొన్ని పుస్తకాలను విరాళంగా అందించారు.స్థానిక ఎంఈవో మంగళవారం ఉపాధ్యాయులతో కలిసి లైబ్రరీని ప్రారంభించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్,హస్నాబాద్ గ్రామంలో మొబైల్ మెడికల్ కేర్ యూనిట్,డిపార్ట్మెంట్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబులిటీస్ సీనియర్ సిటిజన్స్ అండ్ ట్రాన్స్ జెండర్స్ పర్సన్స్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ,ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య సేవలు క్యాంప్‌లో,జిల్లా మహిళా సాధికార బృందం పాల్గొనడం జరిగింది.ఇందులో భాగంగా అక్కడ ఉన్న బయోవృద్ధులకు,అంగన్వాడీ టీచర్ ఆశా కార్యకర్తలకు మహిళా శక్తి స్కీమ్,బేటి బచావో బేటి పడావో,మహిళ సాధికారత,181 సఖి,1098 చైల్డ్ హెల్ప్‌లైన్,వయోవృద్ధుల శాఖ వారి టోల్‌ఫ్రీ నెంబర్,వయోవృద్ధుల శాఖ అందించే సేవల గురించి వివరించడం జరిగింది.వివిధ హెల్ప్ లైన్ గురించి వివరించడం జరిగింది.మహిళ శిశు సంక్షేమ శాఖలను సద్వినియోగం చేసుకోవాలని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కృష్ణతేజ మెడికల్ ఆఫీసర్,ఫార్మసిస్ట్,అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు,60 ఏళ్లు,దాటిన వయోవృద్ధులు,డిస్టిక్ మిషన్ కో ఆర్డినేటర్ అశ్విని,గౌతమి,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా హక్కులపై అవగాహన

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :




జిల్లా మహిళా సాధికారత టీం వారు యుపిఎస్ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా పాఠశాల పనిచేస్తున్న ఉపాధ్యాయ బృందానికి మొదటగా బేటి బచావో బేటి పడావో పథకం గురించి మహిళా హక్కుల గురించి,సాధికారత గురించి చెప్పడం జరిగింది.తర్వాత బాల బాలికలకు బాల్య వివాహాల వల్ల వచ్చే నష్టం గురించి సేఫ్ టచ్,అన్ యూస్ టచ్‌ల గురించి,బేటి బచావో బేటి పడావో స్కీం గురించి,టోల్‌ఫ్రీ నెంబర్ గురించి కూడా వివరించడం జరిగింది.పోక్సో చట్టం గురించి,సెల్‌ఫోన్ వాడడం వల్ల వచ్చే నష్టాల గురించి,పిల్లల్లో వ్యక్తిగత వికాసం ఎలా పెంపొందించుకోవాలి అనే దాని గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ నర్సయ్య,డిఎచ్‌ఈడబ్ల్యూ టీమ్ కో ఆర్డినేటర్ కె.అశ్విని టీమ్ మెంబర్స్ గౌతమి,పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో స.హ.చట్టం బోర్డులు ఏర్పాటు చేయాలి

### -ఆర్‌టిఐ జగిత్యాల జిల్లా అధ్యక్షులు అక్కపెల్లి రవీంధర్

కొడిమ్యాల,ప్రభాతవార్త :



ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దిన జగిత్యాల జిల్లా కలెక్టర్ సముదాయంలో అధికారులు సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేయలేదని వాటిని వెంటనే ఏర్పాటు చేయాలని ఆర్టిఐ జగిత్యాల జిల్లా అధ్యక్షులు అక్కపెల్లి రవీంధర్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అట్టి బోర్డులో సంబంధిత కార్యాలయ అధికారి పేరు,హోదా, సెల్‌నెంబర్,తదుపరి మొదటి అప్పిలేట్ అదికారి,రెండవ అపిలేట్ అధికారి పేరు సూచించాలి.సహచట్టం బోర్డులు లేకపోవడం వల్ల ఆర్టిఐ ధరఖాస్తుదారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.వెంటనే సహ చట్టం బోర్డులను ఆయా కార్యాలయంలో ఏర్పాటు చేయాలని అక్కపెల్లి రవీంధర్ కోరారు.

# జగిత్యాల వార్త



## జగిత్యాల జిల్లా ముదిరాజ్ మహిళా అధ్యక్షురాలుగా రెంజర్ల కళ్యాణి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన రెంజర్ల కళ్యాణిని జగిత్యాల జిల్లా ముదిరాజ్ మహిళా అధ్యక్షురాలుగా శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ చేతుల మీదుగా నియామకపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ నాపై నమ్మకంతో జగిత్యాల జిల్లా ముదిరాజ్ మహిళా అధ్యక్షురాలుగా నియమించిన ముదిరాజ్ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జనరల్ సెక్రెటరీ గుండ్లపల్లి శ్రీనివాస్,ఉపాధ్యాక్షులు బల్ల సత్తయ్య,యూత్ జనరల్ సెక్రెటరీ అల్లూరి జగన్,రెంజర్ల నర్సయ్య,జిల్లా అధ్యక్షులు నీలం పెద్దలు,బత్తిని మహేష్ పాల్గొన్నారు.

## వైభవంగా గోదావరి హారతి

ధర్మపురి,ప్రభాతవార్త :



కార్తీక మాసం సందర్భంగా ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన గంగా హారతి కార్యక్రమంలో భాగంగా మంగళవారం గోదావరి హారతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. దేవస్థానం నుండి మంగళ వాయిద్యాలతో అర్చకులు,సిబ్బంది,భక్తులు గోదావరి నదికి వద్దకు వెళ్లి నది తీరాన పూజలు నిర్వహించారు.అనంతరం గోదావరి మాతకు హారతి ఇచ్చారు.కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్,దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న,అభివృద్ధి కమిటీ సభ్యులు సిబ్బంది,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధర్మపురి ఆధ్వర్యంలో బుగ్గారం మండలంలోని బుగ్గారం,మద్దునూర్,సిరికొండ,చిన్నాపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సహకార శాఖ అధికారి వి.రాము ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు 17 శాతం తేమతో వరి ధాన్యంను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర గ్రేడ్–ఎ క్వింటాళుకు 2203/- సాధారణ రకం 2183/- పొందాలని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఇవో శ్రీనివాస్,పిఏసియస్ సెక్రటరీ అయ్యోరి రాజేష్,రైతులు పాల్గొన్నారు.



# డివిజన్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

మెట్‌పల్లి – ప్రభాతవార్త :





మెట్‌పల్లి డివిజన్ కేంద్రంతో పాటు మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లో మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం బాలల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ తెలుగు, ఊర్దూ మీడియం పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో సోమవారం బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయ వేషాధారణలో పిల్లలకు పాఠాలు బోధించారు. అలాగే దేశభక్తికి సంబంధించిన నాటికలు, నాట్యాలు చేస్తూ వేషాధారణలతో సందడి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నెహ్రూ జీవిత చరిత్ర గురించి, స్వతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన పోరాటాల గురించి, దేశ ప్రధానిగా దేశానికి చేసిన సేవల గురించి కొనియాడి ఉపాధ్యాయులచే మన్ననలు పొందారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీలు, పాటల పోటీలు, నృత్య పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కాగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయ బృందం, ప్రిన్సిపాల్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కేరళ మోడల్ స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పోత్కపల్లి కేరళ మోడల్ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ జస్టిస్ ఆంటోని మాట్లాడుతూ.... అభం శుభం తెలియని పసి మనసులు.... అప్పుడే పరిమళించిన పువ్వులు అందుకు సూచకంగా ప్రపంచ వ్యాప్తంగా బాలల దినోత్సవం వేడుకలను ప్రధాని దీర్ఘకాలంగా పనిచేసిన పండిత్ జవలాల్ నెహ్రూ జన్మదిన రోజున బాలల దినోత్సవాన్ని జరుపుకుంటారని, బ్రిటిష్ పాలనలో చతికిలపడ్డ తనదైన దార్శనికత ముందుచూపుతో పురోగతి దిశగా నడిపించిన వ్యక్తి దేశం కోసం జైలు జీవితం కూడా గడిపారని తెలిపారు. ఆయనకు గులాబీలు, పిల్లలంటే అమితమైన ప్రేమ అని అన్నారు. అందుకే ఆయన జన్మదినం రోజున బాలల దినోత్సవాన్ని జరుపుకుంటారని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా అవతారం ఎత్తి పాఠశాల విధులను ఉత్సాహంగా నిర్వహించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులుగా అవతారం మెత్తారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ జస్టిస్ ఆంటోని, కరస్పాండెంట్ రెంజు రాయ్, ఉపాధ్యాయులు జి. మహిపాల్, లిస్సీ జస్టిస్, గౌసియా ఖాన్, జి. లావణ్య, జి. లావణ్య రెడ్డి, అమలా బైజు, రేష్మ, స్పందన, విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యాత్మాక పోలింగ్ కేంద్రాల సమగ్ర సమాచారం సేకరించండి

## కేంద్ర ఎన్నికల పోలీస్ పరిశీలకులు రాజేష్ కుమార్

**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 14, ప్రభాతవార్త**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో సమస్యా త్మాక పోలింగ్ కేంద్రాల సమగ్ర సమా చారం సేకరించాలని కేంద్ర ఎన్నికల పోలీస్ పరిశీలకులు రాజేష్ కుమార్ అన్నారు. మంగళవారం వరంగల్ (తూర్పు) 106 నియోజకవర్గ పరిధిలో గుర్తించ బడిన సమస్యాత్మాక పోలింగ్ కేంద్రాలను పోలీసు పరిశీలకులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్ధ ఏర్పాట్లను గురించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కొత్తవాడ లోని ఏకశిలా స్కూల్, తుమ్మల కుంటలోని ప్రగతి స్కూల్, మండిబజార్ ప్రాంతంలోని కిడ్డి హైస్కూల్, సుఫా స్కూల్, ఎల్లంబజార్ ప్రాంతంలోని పూర్ణోదయ స్కూల్, ఖిల్లా వరంగల్ ప్రాంతంలో గల ఆరెల్లి బుచ్చయ్య పాఠశాల, పెరువాడలో గల ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల యందు పోలింగ్ కేంద్రాలను పోలీసు అబ్జర్వర్ పరిశీలించారు. అనంతరం పోలీసు ఏసీపీ బోనాల్ కిషన్ క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గురించి తెలియజేస్తూ వరంగల్ (తూర్పు) నియోజక వర్గంలో మొత్తం 230 పోలింగ్ కేంద్రాలలో 57 కేంద్రాలను క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గురించిన గత నేర చరిత్ర, ఆ ప్రాంతంలో గల రౌడీషీట్‌ల నేర చరిత్రపై సమాచారం సేకరించాలని, రాజకీయ పార్టీల ప్రాధాన్యం, సున్నితత్వం, మిశ్రమ సంస్కృతి ఉన్న ప్రాంతాల ఏమైనా ఉన్నాయో గుర్తించాలని, వాహనాలు సులు వుగా వెళ్లి తిరిగి రావడానికి మార్గాలు అన్వేషించా లన్నారు. గుడుంబా, మద్యంతో పాటు వివిధ మత్తు పదార్థాల ప్రభావం ఈ ప్రాంతా ల్లో ఏ మేరకు ఉంటుందో కనీస అవ గాహన కలిగి ఉండా లని, అదనపు బలగాల మోహరింపుపై ప్రత్యేక కార్యా చరణ ఉండాలన్నారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో లైవ్ వెబ్‌కాస్టింగ్ జరగాలని, రోజువారీ కార్యక లాపాలపై లా అండ్ ఆర్డర్ ప్రకారం తీసుకున్న చర్యలు, కేసుల నమోదు గురించి అధికా రులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసు బోనాల కిషన్, సర్కిల్ ఇన్స్పెక్టర్‌లు వెంకటేశ్వర్లు, సురేష్ గౌడ్‌తో పాటు పోలీసు పరిశీలకులు లైజన్ ఆఫీసర్ నిస్సార్ పాషా పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

## రాష్ట్ర స్థాయి కోకో పోటీల్లో మల్లంపల్లి విద్యార్థులు

దుగ్గొండి, నవంబర్ 14, ప్రభాతవార్త



విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని ప్రధానోపాధ్యా యులు ఎలగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం ప్రభు త్వ హైస్కూల్‌లో మంగళవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. ప్రతి రోజు విద్యా ర్థులు పాఠశాలకు వస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. విద్యార్థులు పోటీ పరీక్షల్లో పాల్గొంటే జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చ న్నారు. పాఠశాలను భలోపేతం చేసేవిధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎంఎ అజీజ్, షేక్ అహ్మద్, జనార్దన్, జుమ్మిలాల్, మహేష్, శ్రీనివాస్, వీరభద్రయ్య, సుశీల, రజిని, అరుణ, ఫాతిమ, పర్వీన్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్, ఉపాధ్యాయులు, ప్రభాకర్, సుకుమార్, సోమారాణి, రాజు, సమత, కోటి, కిరణ్, రమేష్, బషీర్, కృష్ణ పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



# లయన్స్‌క్లబ్ ఉచిత షుగర్ నిర్ధారణ వైద్య శిబిరానికి విశేష స్పందన

మెట్‌పల్లి టౌన్ – ప్రభాతవార్త :



లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాజులపేటలో చేపట్టిన ఉచిత షుగర్ నిర్ధారణ వైద్య శిబిరానికి మంగళవారం విశేష స్పందన వచ్చింది. ఇట్టి వైద్యశిబిరం క్లబ్ అధ్యక్షుడు దొంతుల ఆంజనేయులు ఆధ్వర్యంలో చేపట్టగా సుమారు వంద మందికి వైద్యులు షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఇల్లెందుల శ్రీధర్, కోటగిరి తిరుమలచారి, కోట విజయ్‌కుమార్, గట్ల మారుతి, బండి సుధాకర్, గోరుమంతుల సురేంధర్, విజయ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన వ్యవసాయాధికారిణి

మల్లాపూర్ – ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని రాఘవపేట్, మల్లాపూర్, గొర్రెపల్లి గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం వ్యవసాయాధికారిణి లావణ్య మంగళవారం పరిశీలించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ మట్టిరాళ్ళు, చెత్త , తాలు లేకుండా బాగా ఎండబెట్టిన , జల్లెడ పట్టిన శుభ్రమైన వరిధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధరకు అమ్మి లబ్ది పొందాలన్నారు. అలాగే రైతులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా మౌలిక సదుపాయాలు ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# శివాలయంలో కార్తీకమాసోత్సవాలు ప్రారంభం

గూడూరు, నవంబర్ 14, ప్రభాతవార్త

గూడూరులోని సనాతన శివాలయంలో మంగళవారం పవిత్ర కార్తీకమాసోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. తెల్లవారుజాము నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శివలింగాన్ని అలంకరించి అర్చనలు చేసారు. సాయంత్రం శివలింగ పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలోని ధ్వజ స్థంభానికి ఆకాశ దీపాన్ని ఆవిష్కరించారు. కార్తికమాసంలో నెల రోజుల పాటు ప్రతి నిత్యం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడంతో పాటు ఆకాశదీపావిష్కరణ కూడా కొనసాగుతుందని ఆలయ కమిటి ప్రతినిధులు తెలిపారు.

# శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

**- ఎల్లారెడ్డిపేట సీఐ కె శశిధర్‌రెడ్డి**

**- పలు గ్రామాల్లో పోలీసులు కవాతు**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎల్లారెడ్డిపేట సీఐ కె శశిధర్‌రెడ్డి కోరారు. మంగళవారం గంభీరావుపేట కేంద్రంతో పాటు మండల పరిధిలోని సముద్రలింగాపురం, మల్లారెడ్డిపేట, నర్మాల గ్రామాలలో కేంద్ర పోలీస్ బలగాలతో కవాతు నిర్వాంచారు. అనంతరం ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు వివాహాలకు తావులేకుండా ప్రశాంతంగా పోలింగ్‌లో పాల్గొని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎవ్వరైన వ్యవహరించినపక్షంలో తట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో



ఎస్సై మహేష్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మధుమేహ దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



మధుమేహ దినోత్సవం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతనవ జంతుశాస్త్ర విభాగ అధ్యాపకులు బిక్షమయ్య సౌజన్యంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు మధుమేహ వ్యాధిపై కలిగి ఉండి, ఇలాంటి మహమ్మారి రాకుండాపాటించాల్సిన ఆహార మరియు వ్యాయామ విషయాలపై క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు, ఇక్యూఏసీ కో-ఆర్డినేటర్ శ్రీవల్లి, ఆధ్యాపకులు ఆదివిష్ణు, శ్రావణ్‌కుమార్, అంజనేయులు, వాణి, ధర్మపురి, మనోహార్, కృష్ణ ప్రసాద్, విజయ్, ఉమారాణి, శైలజలతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



బాలల దినోత్సవం గంభీరావుపేట మండలంలోని పలు పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలలో మంగళవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని అంగన్‌వాడి కేంద్రంతో పాటు మండల పరిధిలోని లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలల దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులే ఉపాధ్యాయులై తరగతి గదులు భోదించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంటి గంగారాం విద్యార్థులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి బాలురే రేపటి నవ భారత నిర్మాతలన్నారు. వారి బంగారు భవిష్యత్తుకై అంతా కలిసి పనిచేయాలని కోరారు. వివిధ కార్యక్రమాలలో నిర్వహించిన బాలల దినోత్సవంలో అంగన్‌వాడి టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త






పట్టణంలోని పలు పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని లిటిల్ జీనియస్, సాయి జీనియస్, కేరళ హైస్కూల్, లిటిల్ ప్లవర్ హైస్కూల్‌లలో బాలల దినోత్సవ వేడుకలు ఘననంగా నిర్వహించారు. ముందుగా జవహార్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చి అమూల్యవరమేనన్నారు. అభం శుభం తెలియని ఆ పసి మనుషులు, పువ్వుతోటలో అప్పుడే పరమళించిన పువ్వులుగా పరిగణిస్తారన్నారు. పిల్లలు తమ భావాలను, సమాచారాన్ని పంచుకోవడాన్ని, పరస్పర అవగాహనను పెంచుకోవడాన్ని ప్రోత్సహించేందుకు గానూ ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధి సభ నవంబర్ 14న బాలల దినోత్సవానికి రూపకల్పం చేసింది. ప్రపంచమంతటా పిల్లల సంక్షేమాన్ని ప్రోత్సహించేందుకు కోసం పలు చర్యలు చేపట్టడమే బాలల దినోత్సవ లక్ష్యమన్నారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన పలు సాంస్కృతిక కార క్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార క్రమాల్లో పీఆర్భియం కళాశాల ప్రిన్సిపాల్ పోతని ప్రవీణ్‌కుమార్, పాఠశాలల నిర్వాహకులు బండి మహదేవ్, రాధాకృష్ణ, వినోద, చౌకి రమేష్, ఎంఏ.బారీ, సెలీనాబారీ, తుమ్మనపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బాలలు ఆరోగ్యంగా ఉంటేనే ఉన్నత లక్ష్యాలను సాధించగలరు

మహబూబాబాద్, నవంబర్14, ప్రభాతవార్త

బాలలు ఆరోగ్యంగా ఉంటేనే ఉన్నత లక్ష్యాలను సాదించగలరని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం బాలసదనంలో మహిళ శిశుసంక్షేమ శాఖ జిల్లా పరిరక్షణ విభాగం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సంయుక్తంగా నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ పాల్గొని బాలబాలికలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో బాలుర కోసం చిల్డ్రన్ హోం అవసరం ఉందని, బాలికల బాలసదనంలో రక్షణ సంరక్షణతో పాటు వారికి డ్రాయింగ్, డాన్స్, ఆర్ట్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, జిల్లా వైద్యాధికారి అంబరీష, చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నాగవాణి, సిడిపిఓలు డెబోరా, సభ్యులు డాక్టర్ అశోక్, డేవిడ్, కోఆర్డినేటర్ లక్ష్మి, శిరీష, చైల్డ్ హెల్ప్‌లైన్‌సిబ్బంది పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల వార్త

## అగ్నిప్రమాదంపై పోలీసులకు ఫిర్యాదు చేశాం

**- నివేదిక ఆదారంగా చర్యలు తీసుకుంటాం**

**- రాజకీయ ఆరోపణలే కుట్రలు లేవు**

**- సెస్ చైర్మన్ చిక్కాల రామరావు**

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 14, ప్రభాతవార్త ః



సెస్ సంస్థలో జరిగిన అగ్ని ప్రమాదం సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సెస్ చైర్మన్ చిక్కాల రామరావు వెల్లడించారు. మంగళవారం సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ రోజున అగ్నిప్రమాదం జరగడంపై బాదపడుతున్నామని తెలిపారు. టపాసులు కాల్చేసమయంలో అగ్ని ప్రమాదం జరిగిందని అనుకుంటున్నామని తెలిపారు. ఈ ప్రమాదంలో కాలిపోయిన రికార్డులన్ని హార్డ్‌డిస్క్‌లో ఉన్నాయని దీనిని కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. సెస్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఎలాంటి కుట్రలు లేవని స్పష్టం చేశారు. తాను అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు చేస్తున్నారని తాము అవినీతికి పాల్పడితే తనతో పాటు పాలకవర్గ సభ్యులను ప్రజలు ఓట్లు వేసి ఎందుకు గెలిపిస్తారని ప్రశ్నించారు. తనపై ఆరోపణలకు ఎలాంటి విచారణకైనా సిద్దంగా ఉన్నానని తెలిపారు. ల్యాండ్, స్యాండ్ మాపియా అంటు విమర్శలు చేస్తున్నారని తాను ఒక గుంట భూమి ఎక్కడైనా ఆక్రమించినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్దమని ప్రకటించారు. అగ్ని ప్రమాద సంఘటనపై పోలీసులు సమగ్ర విచారణ జరుపుతున్నారని నివేదిక వచ్చిన తరువాత ఎవరిదైనా ప్రమేయం ఉన్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో సెస్ ఎండి సూర్యచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఘనంగా బాల దినోత్సవం

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త ః

భారతదేశ మొదటి ప్రధాని చాచా నెహ్రు జన్మదినం పరిష్కరించుకొని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో మంగళవారం ఘనంగా బాలల దినోత్సవం పాఠశాలల ప్రిన్సిపల్ రాజిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి, విద్యార్దినిలు ఒకరోజు ఉపాధ్యాయులుగా తరగతులను బోధించారు. అనంతరం పాఠశాలలో సంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థుల నృత్యాలు అలరించాయి. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని వారికి సరైన విద్యను అందించడం మనందరి బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయిని ఉపాధ్యాయిలు పాల్గొన్నారు.





# జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో ఘనంగా బాలరాజు దినోత్సవం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో చాచా నెహ్రూ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ డైరెక్టర్ బియ్యాల హరిచరణ్‌రావు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు, నాటికలు, వివిధ రకాల వేషాలు, చూపరులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా వ్యవసాయం ప్రాముఖ్యత, రైతుల గొప్పదనం గురించి తెలిపే విధంగా చేసిన నృత్యం ఆకట్టుకుంది. స్వాతంత్ర్యం సమరయోధుల వేషాలు, వివిధ రకాల జంతువులు, పక్షులు, కూరగాయలు, పండ్లు, పుష్పాల వేశాల ద్వారా వాటి ఉపయోగాలు, వివిధ రకాల ప్రొఫెషన్స్ డాక్టర్, లాయర్, పోలీస్, ఆర్మీ, రైతు వేషాలు ద్వారా వల్ల గొప్పతనం వివరించారు. చిన్నారులు వేషిన అష్టలక్ష్మి వేషాలు ఆహుతులను భక్తి పరవశంలోకి తీసుకెళ్లాయి. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలు ఎలా పాటించాలో విద్యార్థులూ చక్కగా వివరించారు. వివిధ రకాల జానపద గీతాలకు చేసిన నృత్యాలు వీక్షకులను మంత్ర ముగ్దులను చేశాయి. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరు అయిన తల్లిదండ్రులకి యాజమాన్యం హర్షం వ్యక్తం చేసి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరిచరణ్‌రావు, శ్రీధర్‌రావు, మౌనికరావు, అజిత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని, ఉపాద్యాయులు పాల్గొన్నారు.


# మీ బిడ్డగా నన్ను కాపాడుకోండి.. నా కడుపులో పెట్టుకుని చూసుకుంటా

- 24గంటల కేసిఆర్ కరెంట్ కావాలా..? కాంగ్రెస్ కావాలా.. బిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్‌రెడ్డి




**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** గత 25సంవత్సరాలుగా ఎందరినో నమ్మారు.. ఏడు సార్లు గెలిపించారు. ఒక్కసారి మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి.. నన్ను కాపాడుకోండి.. మిమ్మల్నందరిని కడుపులో పెట్టుకుని చూసుకుంటా.. 5ఏళ్లు మీ వాకిట్లో సేవలు అందిస్తానంటూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి, ఆయన సతీమణి శాలిని, హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలంలోని శంబునిపల్లి, కానపర్తి, దేశరాజుపల్లి, పంగిడిపల్లి గ్రామాలలో సుడిగాలిలా పర్యటించారు. కానపర్తి గ్రామంలో మాట్లాడుతూ రేపు రాబోయే తెలంగాణ ఎన్నికలలో హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలంతా కేసిఆర్ అభివృద్ధిని చూసి, మీ ప్రాంత బిడ్డగా నాకు ఓటేసి గెలిపించాలని కౌశిక్‌రెడ్డి చేతులెత్తి దండం పెట్టారు. నాపై నమ్మకంతో ఓటు వేసి గెలిపిస్తే 106 గ్రామపంచాయితీలలో అందరి అవసరాలను తీరుస్తానని, అన్ని గ్రామాలను అభివృద్ధిలో తీర్చిదిద్దుతానని కౌశిక్‌రెడ్డి ప్రజలకు అభయం ఇచ్చారు. రాష్ట్రంలో మూడోవసారి ముఖ్యమంత్రిగా కేసిఆర్ బాధ్యతలు చేపట్టబోతున్నారని, ఇక్కడ హుజురాబాద్‌లో మీ బిడ్డ ఎమ్మెల్యేగా ఉంటే అభివృద్ధి జరిగితీరుతుందని కౌశిక్‌రెడ్డి ప్రజలకు వివరించారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి జనం జై కొడుతుండడంతో అది మింగుడు పడని కొంతమంది ఎక్కడ ఓడిపోతామోనని బయపడి కొంత మంది నాపై లేనిపోని అసత్య ఆరోపణలు చేసి రాజకీయ లబ్దిపొందాలని చూస్తున్నారని, నాపై ఆరోపణలు చేసే నాయకులకు దమ్ము, ధైర్యం ఉంటే రాజకీయంగా తనను ఎదుర్కోవాలని కౌశిక్‌రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత ముఖ్యమంత్రి కేసిఆర్ 24గంటల ఉచిత కరెంట్ రైతాంగానికి ఇస్తూ, 19వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేసిన గొప్ప నాయకుడని కౌశిక్‌రెడ్డి అన్నారు. కేసిఆర్ ఇస్తున్న 24గంటల ఉచిత కరెంట్ కావాలా.. ? లేక కాంగ్రెస్ పార్టీ ఇస్తాననంటున్న 3గంటల కరెంట్ కావాలా..? ప్రజలే తేల్చుకోవాలని కౌశిక్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేసారు. గత 20 సంవత్సరాలుగా ఇక్కడ గెలిచిన వ్యక్తి రెండున్నర సంవత్సరాలుగా మొఖం చాటేసి నియోజకవర్గానికి రాకపోవడం బాధకరమన్నారు. ఒక్కసారి మీ బిడ్డగా నన్ను ఆశీర్వదిస్తే 5 సంవత్సరాలలోపు హుజురాబాద్ నియోజకవర్గాన్ని సిద్దిపేట తరహాలో అభివృద్ధి చేసి చూపిస్తానని కౌశిక్‌రెడ్డి హామీ ఇచ్చారు. చేయని పక్షంలో జీవితంలో నా మొఖం చూపించను.. మరోసారి ఓటు అడగనని కౌశిక్‌రెడ్డి శపథం చేసారు. పేదల కోసం ముఖ్యమంత్రి చంద్ర శేఖర్‌రావు కొత్త మ్యానిఫెస్టోను రూపొందించారని, 2000-5000, వికలాంగుల పెన్షన్ 4000-6000 వరకు, మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం కింద ప్రతినెల 3000రూపాయలు ఇవ్వనున్నట్లు కౌశిక్ వెల్లడించారు. మహిళల కోసం గ్యాస్ సిలండర్లు 400 రూపాయలకే అందిస్తామన్నారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని 5 లక్షల నుండి 15లక్షలకు పెంచనున్నట్లు తెలిపారు. కేసిఆర్ ధీమా ఇంటింటికి భీమా పథకం కింద రేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంట్లో 5లక్షల ప్రమాదవశాత్తు భీమా అందించనున్నట్లు ఆయన తెలిపారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన రెండు నెలలలోపే గ్రామంలో పొచమ్మ తల్లి గుడి నిర్మిస్తానని కౌశిక్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తక్కల్లపల్లి సత్యనారయణరావు, ఇంద్రాసేనారెడ్డి, పెండ్యాల రవీందర్‌రెడ్డి, శైలజ, నాగేంద్ర, సుగుణాకర్‌రావులతో పాటు పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నేతలు ఆశేశంగా తరలివచ్చారు.

# హామీలను అమలు చేసేందుకు నిర్విరామంగా పనిచేస్తా.. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రణవ్



**వీణవంక, ప్రభాత వార్త:** ఉన్నత చదువులు చదివే విద్యార్థుల కోసం ఫీజు రియంబర్స్‌మెంట్ ఏర్పాటు చేసి, నిరుపేద విద్యార్థులకు విద్యనందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని హుజురాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని బ్రాహ్మణపల్లి, మల్లన్నపల్లి, ఘన్ముకుల, కిష్టంపేట, దేశాయ్‌పల్లి, మల్లారెడ్డిపల్లి గ్రామాలకు ఎమ్మెల్యే అభ్యర్థి రాగా మంగళహారతులు, డప్పుచప్పుళ్ళు, నృత్యాలు చేస్తూ ప్రజలకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణలోకి కాంగ్రెస్ పార్టీలోకి అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను గడప గడపకు అందజేసి నిర్విరామంగా కృషి చేస్తానని తెలిపారు. ఇటు ఉద్యోగులకు అటు నిరుద్యోగులకు బిఆర్ఎస్ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ అంటే స్కీములని, బిఆర్ఎస్ అంటే స్కాములని ప్రజలకు అర్థమైనందున మార్పుకోరుకుంటున్నారని అన్నారు. రైతుల సంక్షేమం మా పార్టీ పనిచేస్తుందని హామీ ఇచ్చారు. పార్టీ అధికారంలోకి రాగానే ఒకసారి అవకాశం రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు ప్రతినెల 2500, రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత ప్రయాణం, 500లకే గ్యాస్ సిలిండర్ తో పాటు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ, యువ వికాసం ద్వారా నిరుద్యోగులకు ఉన్నత విద్యకు 5 లక్షలు ఇవ్వబోతుందని అన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం మల్లన్నపల్లి గ్రామం నుండి మండల గణేష్, రాజు, కరుణాకర్, ఘన్ముకుల నుండి గాజుల శ్రీనివాస్, జుబేదా భేగం, నసీరుద్దీన్, వీరేశంలు పార్టీలోకి చేరేందుకు రాగా అభ్యర్థి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



**అపోహాలు వద్దు.. పార్టీని వీడే ప్రసక్తి లేదు...** కొంత మంది వొడితల ప్రణవ్ కేసిఆర్ పంపిన బాణమని అసత్య ప్రచారాలు చేస్తున్నారని ప్రజలు ఎవరు నమ్మవద్దని ఎమ్మెల్యే అభ్యర్థి ప్రణవ్ అన్నారు. మా తాత స్వర్గీయ వొడితల రాజేశ్వర్ రావు నాటి నుండే కాంగ్రెస్ పార్టీ అని, పార్టీని వీడేది లేదని తేల్చి చెప్పారు. పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, మండల అధ్యక్షులు శ్యామ్ సుందర్ రెడ్డి, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు సునిల్, న్యాయవాది సదయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సారంగపాణి, జిల్లా నాయకుడు పత్తి కృష్ణారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు మండల గట్టయ్య, హకీమ్, ఉపేందర్ రెడ్డి, తాళ్ళపల్లి సమ్మయ్య, కోమాల్ రెడ్డితో పాటు నాయకులు మిరాల సమ్మిరెడ్డి, నాగిడి రామ్ రెడ్డి, రవీందర్ రెడ్డి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విద్యర్థులకు చట్టాలపై అవగాహన కల్గియుండాలి




**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :** చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్గియుండాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీలేఖ అన్నారు. మంగళవారం బాలల దినోత్సవం సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాలలో న్యాయ విజ్ఞన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ పిల్లలకు విద్యా హక్కు ద్వారా అందరు చదువుకునే అవకాశం రాజ్యాంగం కల్పించిందని అన్నారు. విదార్థులు మత్తుపానియల అలవాట్లుక చేసుకోవద్దని అన్నారు. లైసెన్స్ కల్గినప్పుడు వాహనాలు నడవపాలని సూచించారు. చదువుకుని ఉన్నత శిఖలు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ పబ్లిక్ ప్రాసిక్యుటర్ పెంట శ్రీనివాస్, లోక్ అదాలత్ సభ్యుడు చింతోజ్ భాస్కర్, గుర్రం అంజనేయిలు, జ్యోతి, కళ్యాణి, అకునూరి వేంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కేసిఆర్ ప్రచార సభను విజయవంతం చేయండి..

# బిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్




**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 17వ తేదిన శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పిజీ కళాశాల మైదానంలో జరపతలపెట్టిన ఎన్నికల ప్రచార సభను విజయంతం చేయాలని మంగళవారం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, కెడిసిసి జిల్లా వైస్ చైర్మన్ పింగిలి రమేష్, వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటిలు కోరారు. నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, కమలాపూర్ మండలాల పరిధిలోని గ్రామాల నుండి లక్ష మందికి పైగా ప్రజలు వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు కౌశిక్‌రెడ్డి విలేకరుల వెల్లడించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు బిఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తారని కౌశిక్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేసారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి, పట్టణాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పొడేటి రామస్వామి, మార్కెట్ మాజీ చైర్మన్ వాల బాలకిషన్, ఇరుముల్ల సురేందర్‌రెడ్డి, అర్యవైశ్య సంఘం అధ్యక్షులు అయిత మహేష్, పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజ్‌కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు పలువురు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన సెంట్రల్ ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలంలోని పారుపల్లి, కేశనపల్లి గ్రామాల్లో గల 278, 272, 273 పోలింగ్ కేంద్రాలను సెంట్రల్ ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ శ్రీధర్ గౌడ్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులకు తమ ఓటు హక్కును వినియోగించుకొని 100శాతం పోలింగ్ జరిగే విధంగా ఆదేశాలు జారీ చేశారు. కార్య క్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, తహశీల్దార్ రాజేశ్వరీ, సిఐ గడిగొప్పుల సతీష్, ఎస్ఐ మధుసూదన్ రావు, మండల గిర్దవార్ శ్రీధర్, బూత్ స్థాయి అధికారులున్నారు.



# స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

**- కేంద్ర ఎన్నికల జనరల్ అబ్జర్వర్ డాక్టర్ సి.ఆర్.ప్రసన్న కుమార్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** పోలింగ్ రోజున స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటింగ్ జరగడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని కరీంనగర్, చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్ర ఎన్నికల జనరల్ అబ్జర్వర్ డాక్టర్ సి.ఆర్.ప్రసన్న కుమార్ తెలిపారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమంలో జనరల్ అబ్జర్వర్‌లు డాక్టర్ సి.ఆర్.ప్రసన్న కుమార్, ఎం.ఆర్.రవి కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జరగబోయే అసెంబ్లీ సాధారణ ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూసేందుకు, మైక్రో అబ్జర్వర్లకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలోని ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని, మైక్రో అబ్జర్వర్లు వారి విధులను పటిష్టంగా నిర్వహిస్తూనే పోలింగ్ టీంతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. అవసరమైన మేరకు మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ టీంకు తగు సూచనలు చేయవచ్చు అని తెలిపారు. పోలింగ్ ఆరంభం నుండి ముగిసే వరకు జరిగిన సంఘటనలు అన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలని, ఓటింగ్ తరువాత ఓటరు తన ఓటు ఎవరికి వేసాననే రహస్యాన్ని బయటపెట్టకుండా చూడాలని, వారికి కేటాయించిన క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో వసతులు ఉండేలా చూడాలని తెలిపారు. జిల్లా




ఎన్నికల అధికారి పమేల సత్పతి మాట్లాడుతూ.. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కేంద్రానికి కళ్ళు, చెవులు వంటి వారని, గతంలో జరిగిన ఎన్నికలలో హింసాత్మక సంఘటనలు, బెదిరింపులకు పాల్పడడం, నిర్ధిష్ట అభ్యర్థికి అనుకూలంగా అసాధారణంగా అధిక ఓటింగ్ జరగడం మొదలైన వాటి ఆధారంగా క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్లు, వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫీ, స్టిల్ ఫోటోగ్రఫీ మొదలైన వాటిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు పద్మావతి, సదానందం, ఎల్డిఎం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే పల్లెల అభివృద్ధి

**- డీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ**



**మానకొండూర్, ప్రభాతవార్త :** పల్లెల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని డీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని లింగాపూర్, రంగపేట, ఈదులగట్టపల్లి, నిజాయితీగూడెం, పెద్దూరుపల్లి గ్రామాలలో డీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తూ జోరుగా ప్రచారం చేపట్టారు. ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజలకు సేవలు అందస్తామని డాక్టర్ కవ్వంపల్లి ప్రజలను కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధి చెందాలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల హామీలకు ప్రజలు మోసపోవద్దన్నారు. రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. ముందుగా గ్రామాల్లోకి విచ్చేసిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు మహిళలు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి సంపత్‌గౌడ్, మండల అధ్యక్షుడు రవీంద్రాచారి, చలిగంటి సంపత్, తిరుమల్‌రెడ్డి, గసికంటి సంపత్, మర్రి ఓదెలు, పాకాల వందన, తిరుపతిరెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.



# బాలల హక్కులను పరిరక్షించాలి

**- ఆపదలో ఉన్న పిల్లలకు అండగా చైల్డ్ లైన్**

**- రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు శోభారాణి**

**కరీంనగర్ ప్రభాతవార్త:** బాలల హక్కులను పరిరక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు హనుమాన్ల శోభారాణి అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శోభారాణి మాట్లాడుతూ.. బాలల హక్కులను కాపాడే బాధ్యత కేవలం కమిషన్ పైనే కాకుండా ప్రతి ఒక్కరిపైనా ఉందని అన్నారు. బాలల కోసం జిల్లా స్థాయిలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ పనిచేస్తున్నదని తెలిపారు. కోవిడ్ వల్ల అనాథలైన అనేకమంది చిన్నారులకు ఈ కమిటీ ద్వారా విద్య, వసతి సదుపాయం అందిస్తున్నదని తెలిపారు. పిల్లలంతా పనిలో కాకుండా చదువులో ఉండాలన్న ఉద్దేశంతో ఐసిపిఎస్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆపదలో ఉన్న చిన్నారులను కాపాడేందుకు జిల్లాలో చైల్డ్ లైన్ పనిచేస్తుందని, 1098కి ఫోన్ చేయడం ద్వారా వారికి సత్వర సహాయం అందుతుందని తెలిపారు. సిడబ్ల్యుసి చైర్ పర్సన్ ధనలక్ష్మి మాట్లాడుతూ.. స్వేచ్ఛాయుత వాతావరణంలో పెరిగిన పిల్లల ఆలోచన శక్తి పెరుగుతుందని అన్నారు. పిల్లలు ఎలాంటి దుష్ప్రభావాలకూ అలవాటు పడకుండా తల్లిదండ్రులు, సంరక్షకులు చూడాలని సూచించారు. అందుకే పిల్లలకు రోజులో కొద్ది సమయం కేటాయించాలని, అప్పుడే




వారి సమస్యలను తెలుసుకోవచ్చని అన్నారు. ఎవరైనా పిల్లలు వేధింపులకు గురవుతున్నట్లు తెలిస్తే బాల రక్ష భవన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమానంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు. బాల భవన్ చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి లలితా దేవి, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు కళింగ శేఖర్, రాధ, అర్చన, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, డిసిపిఓ శాంత, బాలభవన్ సూపరింటెండెంట్ మంజుల, సఖి అడ్మిన్ లక్ష్మి, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, ఏసిడిపిఓ అరవింద పాల్గొన్నారు.

# బాల సదనంను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లిలోని పెద్ద కల్వల ప్రాంతంలో ఏర్పాటు చేసిన బాల సదనంను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు. బాలల దినోత్సవం నాడు బాల సదనం ప్రారంభించడం సంతోషకరమని, ఇందులో అనాథలు, పాక్షిక అనాథలకు, రక్షణ, సంరక్షణ అవసరమైనటువంటి 6 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలలోపు ఆడ పిల్లలకు వసతి సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ కాన్, బాల రక్ష భవన్ కో ఆర్డినేటర్ సుగుణ, సిడిపిఓ పెద్దపల్లి కవిత, సిడిపిఓ మంథని పద్మ, డిసిపిఓ కమలాకర్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్స్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



కరీంనగర్ వార్త

# అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని అల్ఫోర్స్ గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్ లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అల్ఫోర్స్ బాలల సందడి కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. ప్రారంభానికి ముందు వారు వివిధ ప్రాంగణాలలో ఏర్పాటు చేసిన పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలల దినోత్సవం చిన్నారులకు ప్రత్యేకమని, వారి ఆనందోత్సవాలను ప్రతీకా అని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ పండుగకు ప్రత్యేకత ఉన్నదని, పండుగ నిర్వహణకై అనేక కార్యక్రామాలను చేస్తారని చెప్పారు. విద్యార్థుల జీవితాలలో చదువు కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు తగిన ప్రాధాన్యతనివ్వాలని చెప్పారు. భగత్ నగర్ బ్రాంచి విద్యార్థులను డీర్‌పార్క్‌కు తీసుకువెళ్లి ప్రకృతి విశిష్టతను, జంతువుల సంరక్షణను తెలిపారు. వావిలాలపల్లిలోని వివిధ బ్రాంచీలలో, కొత్తపల్లి బ్రాంచిలో విద్యార్థులకు వినోదాత్మక కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, ప్రత్యేకంగా విద్యార్థులు ఉపాధ్యాయులు వేషధాఋణలో విచ్చేసి తరగతులను తీసుకున్నారని, వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని తెలిపారు. ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించినటువంటి పలు ప్రతిభ పాటవ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# భగవతిలో బాలల దినోత్సవం

**కరీం నగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** చాచా నెహ్రూ పుట్టిన రోజును పురస్కరించుకుని బాలల దినోత్సవ వేడులకను భగవతి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల చైర్మన్ బి.రమణారావు, కరస్పాండెంట్ బి.విజయలక్ష్మిలు నెహ్రూ ఫోటోకు పూల మాలలను అలకరించి దీప ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు స్వయం పరిపాలనా దినంగా భావిస్తూ ఉపాధ్యాయుల వేషధారణలో అలరింపచేశారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా తరగతి గదులలో బోధించారు. ఉపాధ్యాయులు నేటి బాలలుగా పిల్లలను అలరింపచేస్తూ రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అనేక కార్యక్రమాలను ప్రదర్శించారు. సృజనాత్మకతను తెలియజేసే విధంగా యాడ్స్, డాన్స్‌లతో ఆకట్టుకున్నారు. పాఠశాల చైర్మన్ బి.రమణారావు మాట్లాడుతూ.. నేటి ఉపాధ్యాయులుగా బోధిస్తున్న విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని అభినందించారు. నేటి బాలలుగా వ్యవహరిస్తూ నృత్య ప్రదర్శన, రచ్చబండ కార్యక్రమాలు చేసిన ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలియజేశారు.



# ఆర్విన్‌ట్రీలో బాలల దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఆర్విన్‌ట్రీ పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా పనిచేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులే విద్యార్థులుగా మారి పాఠశాల అసెంబ్లీని నిర్వహించారు. ఇందులో భాగంగా అనేక రకాలైన విజ్ఞానదాయక అంశాలలో ప్రదర్శనలను ఏర్పాటు చేసి అలరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.రమణరావు మాట్లాడుతూ.. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేల, విద్యార్థులకు కూడా మానసికోల్లాసాన్ని అందించాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలపిఆరు. నేహ్రుకి చిన్నపిల్లలంటే ప్రాణమని, నేహ్రూ మన దేశ స్వాతంత్ర్యోధ్యమంలో చేసిన కృషిని, అనంతరం దేశ ప్రధానిగా దేశానికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. నేటి పిల్లలే రేపటి పౌరులని వారిలోని అంతర్గతంగా నిలిచి ఉన్నటువంటి విద్యాశక్తిని ప్రోత్సహించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల డైరెక్టర్ బి.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎన్నికల పట్ల నమ్మకాన్ని, విశ్వాసాన్ని కలిగించేందుకు ఫ్లాగ్ మార్చ్

**హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

హుజురాబాద్ నియోజకవర్గంలో జరగబోయే సార్వత్రిక శాసనసభ ఎన్నికల్లో ప్రజలకు ఓటు పై నమ్మకాన్ని, విశ్వాసాన్ని కల్పించే ఉద్దేశ్యంతో పోలీసులు బిఎస్ఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని ప్రధాన వీధుల గుండా పోలీస్ అధికారులు, బిఎస్ఎఫ్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలు 2023 లను ప్రశాంతంగా జరిపించే క్రమంలో మూడు కంపెనీల బిఎస్ఎఫ్ బలగాలు నియోజక వర్గానికి చేరుకు న్నాయని తెలిపారు. ఇప్పటికే నియోజక వర్గంలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా పర్యవేక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు బిఎస్ఎఫ్ బలగాలు జిల్లా యంత్రాగాలతో మమే కమై విధులు నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి జీవన్ రెడ్డితో పాటు సిఐలు బర్పాటి రమేష్, బొల్లం రమేష్, కిషోర్, ఎస్ఐలు శ్రీధర్, రాజేష్, రామకృష్ణ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, బిఎస్ఎఫ్ బలగాలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో ప్రణవ్ కు బ్రహ్మరథం పట్టిన ప్రజలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**



తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరుతుందని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా కమలాపూర్ మండలంలోని శంభునిపల్లి, కానిపర్తి, దేశరాజుపల్లి, ఉప్పల్, ఉప్పులపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ ప్రచారం నిర్వహిం చగా ప్రజలు బ్రహ్మ రథం పడుతూ ఘన స్వాగతం పలికారు. డప్పుచప్పుళ్ళు, కోలా టాలతో యువ నాయకునికి ఆత్మీయ స్వాగతం తెలిపారు. ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగిన ప్రణవ్ చిన్న పెద్దలను కలుస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో దేశం సస్యశ్యామలంగా ఉందని అన్నారు. మహిళా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మహిళలు సుబిక్షంగా ఉంటేనే ఇల్లు చక్కదిద్దుతుందని తద్వారా గ్రామం, రాష్ట్రంతో పాటు దేశం కూడా సుబిక్షంగా ఉంటుందని మహిళా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెద్దపీట వేసిందని ఈ సందర్భంగా మహిళలకు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి మహిళకు నెల నెల రూ. 2500 అకౌంట్ లో జమ చేస్తామని, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మహిళ ఉచిత బస్సు ప్రయాణం చేసే విధంగా అవకాశం కల్పించామని, మహిళలు అరిగోస పడకుండా ఉండటానికి రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ను కూడా అందిచేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. మహిళలు ఆనందంగా ఉంటే అన్ని రంగాలలో ముందుకు వెళ్తారని, మహిళా మూర్తులంతా ఏకమై మీ బిడ్డ లాంటి నన్ను ఆశీర్వదించాలని, మహిళా మణులను కోరారు. ఈ ఎన్నికల్లో ప్రభుత్వానికి చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వచ్చాక గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్, సీనియర్ నాయకులు తవుటం రవీందర్, బాలసాని రమేష్, దేశిని ఐలయ్య, తిప్పారపు యుగంధర్, వంశీ, జనగాని శివకృష్ణ, ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తల్లిదండ్రుల కలలను నిజం చేయాలి

**ఎలిగేడు, ప్రభాతవార్త :**



విద్యార్థులు పట్టుదలతో చదివి తల్లిదండ్రులు కన్న కళలను నిజం చేయాలని ఎలిగేడు మండలం లాలపల్లె ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొల్లం ప్రవీణ్ అన్నారు. మంగళవారం భారతదేశ తొలి ప్రధానమంత్రి నెహ్రూ పుట్టినరోజు పిల్లల దినోత్స వం నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగిన విద్యావంతులను ఆదర్శంగా తీసుకొని చదువుల్లో రాణించాలన్నారు. నెహ్రూకు పిల్లలన్న గులాబీలు అన్న అమిత ప్రేమ ఉండడం వల్లనే నెహ్రూ జయంతిని చిల్డ్రన్ డే గా జరుపుకుంటామని పిల్లలకు వివరించారు. పిల్లలే ఉపాధ్యాయులుగా తరగతులు నిర్వహించడం మానసిక ధైర్యాన్నిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సునీత, అంగన్వాడీ కార్యకర్త వసంత లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :**



దేశ మొదటి ప్రధాని చాచా నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామం అంగన్వాడీ కేంద్రం-2లో బాలల దినోత్స వ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సంకోజు పద్మారాణి ప్రీస్కూల్ పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్

**ధర్మపురి, ప్రభాతవార్త :**

ఎన్నికల్లో భాగంగా ధర్మపురి మండల కేంద్రంలో మంగళవారం సెంట్రల్ ఫోర్స్ దళాల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. స్థానిక పటేల్ గార్డెన్ నుండి బిఎస్ఎఫ్ దళాలు ఫ్లాగ్ మార్చ్ ప్రారంభించి స్థానిక గాంధీ, నంది, అంబేద్కర్, వివేకానంద విగ్రహాల మీదుగా వెళ్లి స్థానిక ఎస్‌హెచ్ గార్డెన్ వరకు నిర్వహించారు. కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ భీంరావ్, డిఎస్పీ రవీంద్రకుమార్, బిఎస్ఎఫ్‌డి ఎస్పీలు సురేష్, దీపాంకర్, స్థానిక సిఐ రమణమూర్తి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**కమలాపూర్, ప్రభాతవార్త:**



హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలంలో బిజెపికి భారీ షాక్ తగలినట్లైంది. బిజెపి నుంచి పలువురు నాయకులు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి దేశరాజుపల్లి గ్రామంలోని బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండి పాషా, కార్యదర్శి సదయ్య, బూత్ అధ్యక్షుడు కృష్ణలతో పాటు 50మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చూసి ఆకర్షితులైన చాలామంది బిఆర్ఎస్ పార్టీలోకి వస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలిని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెండ్యాల రవీందర్ రెడ్డి, శైలజ, నాగేంద్ర, దాసరి రమేష్, గుబిరె సుగుణాకర్ రావు, సింగిల్ విండో చైర్మన్ పేరాల సంపత్ రావు, తక్కలపల్లి సత్యనారాయణ రావు, ఇంద్రసేనా రెడ్డి, ప్రదీప్ రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కేడీసీసీ బ్యాంకు వారి అవగాహన సదస్సు

**జూలపల్లి, ప్రభాతవార్త :**



కేడీసీసీ బ్యాంకు వారి అవగాహన, ఈ మేరకు మంగళవారం రోజున జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో కేడీసీసీ బ్యాంక్ వారు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి బ్యాంకు వినియోగదారులకు కేడీసీసీ బ్యాంకు ద్వారా క్రాప్ లోన్స్ 7 శాతం వడ్డీ, లాంగ్ టర్మ్ లోన్స్ పై 10.5 శాతం వడ్డీకీ రుణాలను అందిస్తున్నామని, ఫిక్స్డ్ డిపాజిట్‌పై 7.5 శాతం వడ్డీ ఇస్తున్నామని, ప్రతి ఒక్కరూ నార్మల్, ఆక్సిడెంటలు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ శ్రీలత, సూపర్వైజర్ చెంద్రా రెడ్డి, ఎఫ్ఎల్ సి అనిల్, ఏఈవో శ్రీవాణి, సీఈవో సురేష్, స్టాఫ్ అసిస్టెంట్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు ప్రాముఖ్యత, ఓటు హక్కులపై అవగాహన సదస్సు

**- ప్రజా చైతన్య యాత్ర**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గ పరిధిలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, రామగుండం నియోజక వర్గ రిటర్నింగ్ ఆఫీసర్ అరుణశ్రీ ఆదేశాల మేరకు స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం స్వీప్ నోడల్ అధికారి స్వరూప రాణి పాల్గొన్నారు. రామగుండం నియోజక వర్గ పరిధిలో చైతన్య రథంతో కళాజాతర బృందం కళాకారులచే గోదావరిఖనిలోని సీతానగర్, రాంనగర్, వినోద నగర్, మార్కెట్ ఏరియా, హనుమాన్ నగర్, శివాజీనగర్, చౌరస్తా ఏరియా, విఠల్ నగర్, 5వ ఇంక్లయిన్ చౌరస్తా ప్రాంతాల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఓటు ప్రాధాన్యత గురించి కళాకారులు గేయ, ఆట, పాటలతో ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో మెప్మా సిఒలు, జూనియర్ అసిస్టెంట్లు, మున్సిపల్ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, ట్రాన్స్ జెండర్లు, ఆర్పిలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.




# పెద్దపల్లి వార్త

## వేషాధారణలతో అలరించిన చిన్నారులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని గంగానగర్ ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ వేషాధారణలతో అలరించారు. నెహ్రూ, అంబేద్కర్, డాక్టర్ రాధాకృష్ణ, అబ్దుల్ కలాం, అబ్దుల్ కలాం ఆజాద్ వేషాధారణలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నిఖత్ ఫాతిమా, పాఠశాల చైర్మన్ సద్దాం హుస్సేన్, కమిటీ సభ్యులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం నల్ల మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తంగా నల్ల మనోహర్ రెడ్డి. పెద్దపల్లి పట్టణంలోని బందారికుంటకు చెందిన సార్ల భార్గవ కుమారుడు 3 సంవత్సరాల సార్ల కార్తీక్ బ్లడ్ ఇన్ఫెక్షన్‌తో ప్రాణాపాయ స్థితిలో బాధ పడుతూ హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో అడ్మిట్ కాగా బిల్ 28లక్షల 60వేలు అయ్యింది. వారు 9లక్షల 60వేలు చెల్లించగా, మిగతా 19లక్షల రూపాయలు ఎన్‌జిఒ ద్వారా యువజన నాయకులు, నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహర్ రెడ్డి ఇప్పించి, ఆ కుమారుని ప్రాణానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆ బాలుడు ఆసుపత్రి నుంచి డిస్‌ఛార్జ్ కాగా, ఈ మేరకు సోమవారం వారి ఇంటికి వెళ్లి ఆయన పరామర్శించి, మనోధైర్యం అందించారు.

## బిఎల్ఓలు పారదర్శకంగా విధులు నిర్వహించాలి

చందుర్తి, ప్రభాతవార్త.



సాధారణ ఎన్నికలను పురస్కరించుకొని బిఎల్ఓలు పారదర్శకంగా విధులు నిర్వహించాలని చందుర్తి ఎంపిడిఓ రవీందర్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీలతలు అన్నారు. చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం బిఎల్ఓలకు పోల్ చిట్టీలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఎల్ఓలు ఇంటింటా తిరుగుతూ ప్రతి ఓటర్‌కు పోల్ చిట్టీ అందే విధంగా చూడాలని అన్నారు. కుటుంబానికి సంబంధించిన పోల్ చిట్టీలు ఇంటి యాజమానికి అందజేసి సంతకాలు తీసుకోవాలని అన్నారు. బిఎల్ఓలు ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. అలాగే ఓటర్ అవగాహన పుస్తకాలను కూడా ఇంటింటికి అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ ఎల్లయ్య, ఆర్ఐ రవి, ఎన్నికల సిబ్బంది, అన్ని గ్రామాల బిఎల్ఓలు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన మల్లిగడ్డ సర్పంచ్

ముత్తారం, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మల్రిగడ్డ సర్పంచ్ నేతికుంట జలపతి ఇదే గ్రామానికి చెందిన గుర్రం మధు తలకు సంబంధించ శస్త్ర చికిత్స అవసరం ఉండగా, రక్తం తక్కువ ఉండటంతో విషయం తెలుసుకున్న సర్పంచ్ జలపతి, మాజీ ఉప సర్పంచ్ బొడిగె అనిల్ మంగళవారం ప్రతిమ ఆసుపత్రిలో రక్తదానం చేశారు. రక్తదానం చేసిన సర్పంచ్ జలపతి, అనిల్‌ను గ్రామస్తులు అభినం దించారు.

## కృష్ణవేణి లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

రామగిరి-ప్రభాతవార్త



మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 135వ జన్మదిన వేడుకలు రామగిరి మండలం కల్వచర్ల లోని కృష్ణవేణి ట్యాలెంట్ స్కూల్ మరియు బేగంపేట లోని సాయి ప్రగతి విద్యానికేతన్ పాఠశాలలో పిల్లల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతిరెడ్డి,ప్రధానోపాధ్యాలు బర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన తరువాత నెహ్రూ జీవిత చరిత్ర గురించి చిన్నారులకు పాటల ద్వార వినిపించారు.ప్రీ ప్రైమరీ పిల్లలు వివిధ వేశధారణలోఆకట్టుకున్నారు. అలాగే విద్యార్థిని,విద్యార్థులు చేసిన నృత్యప్రదర్శన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ వేడుకలలో బాగంగా విద్యార్థిని,విద్యార్థులకు వ్యాసరచన,చిత్ర లేఖనం,పాటల పోటీలు,ఫాన్సీ డ్రెస్ పోటీలను నిర్వహించి అనంతరం ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో డేరెక్టర్స్ శ్రీధర్‌బాబు,అనిల్ కుమార్ రెడ్డి,రంజిత్ రెడ్డి,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థుల తల్లీదండ్రులు పాల్గొన్నారు.

## కేసముద్రంలో బాలల దినోత్సవం

కేసముద్రం, నవంబర్ 14, ప్రభాతవార్త




కేసముద్రం జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం జాతీయ బాలల దినో త్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి హెచ్ఎం రాజు, ఉపాధ్యాయ బృందం పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలతో పాటు కన్నుల పండుగగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చారు. .

## శ్రీ వాణి విద్యానికేతన్‌లో బాలల దినోత్సవ వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీవాణి విద్యానికేతన్ పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు వివిధ వేషాధారణలతో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. యోగా, చిత్ర లేఖనం పోటీలను చేపట్టారు. చిన్నారులు భద్రకాళి, శివుడు, లక్ష్మీ, పార్వతీ, సరస్వతీ, ఝాన్సీ లక్ష్మిబాయి, చాచా నెహ్రూ, పండ్ల చెట్లు, డాక్టర్ వంటి వివిధ వేషాధారణలతో అలరించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ ప్రేమ్‌కుమార్ హాజరై చాచా నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. క్యాక్రమంలో కరస్పాండెంట్ లక్ష్మణ్ కుమార్, ప్రిన్సిపాల్ మానస, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పోషకులు తదితరులున్నారు.

## స్పందన పాఠశాలలో బాలోత్సవం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

యైటింక్లయిన్‌కాలనీలోని స్పందన పాఠశాలలో చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకొని రెండు రోజుల పాటు నిర్వహించే బాలోత్సవంలో విద్యార్థినీ, విద్యార్థులు వివిధ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి రోజులో భాగంగా ప్రిన్సిపాల్ రవీందర్ రావు మంగళవారం నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉదయం చిత్రలేఖనం, కవితా రచన, వేషాదారణ జరుగగా, మధ్యాహ్నం నాటికలు, జానపద నృత్యాలు, సోలో కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విజేతలకు బుధవారం జరిగే బహుమతి ప్రదానోత్సవంలో బహుమతులు అందజేయనున్నట్లు ప్రిన్సిపాల్ రవీందర్ రావు తెలిపారు. కార్యక్రమంలో సుహాసినీ, మాధవి, వనిత, అమల, సుధారాణి, సునీత, పద్మ, సూరజా తదితరులున్నారు.



# సెయింట్ మధర్ థెరిస్సా పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మధర్ థెరిస్సా పాఠశాలలో నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వ్యక్తిగతంగా తయారు చేసిన పలు ప్రయోగాలను ప్రదర్శించి పలువురి మన్ననలు పొందారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ నాగోతు వినోద్‌కుమార్ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూకు చిన్న పిల్లలంటే చాలా ప్రీతి అని అయన జన్మదినం సందర్భంగా ప్రభుత్వం బాలల దినోత్సవాన్ని నిర్వహిస్తుందని నేటి బాలలే రేపటి పౌరులు అని వీరందరూ ఉపాధ్యా యులు సూచించిన మార్గాన్ని ఎంచుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కాంక్షిం చారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పేరును నిలుపాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థి దశలోనే జీవిత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందిపాల్గోన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

# విద్యార్థులు ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలి

**-నరేంద్ర విద్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవం**
**-బాల అద్యాపకులుగా తరగతి గదుల్లో బోధన**

గంగాధర,ప్రభాతవార్త.



ప్రతి విద్యార్థి క్లాసురూంలో బోధిస్తున్నప్పుడు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకున్నప్పుడే తద్వారా విద్య అలవడుతుందని నరేంద్ర విద్యాలయం యాజ మాన్యం గంగాధర రాజేశం,గుజ్జుల గోపాల్‌రెడ్డి అన్నారు. బాలల దినోత్సవం పురస్కరిం చుకొని పాఠశాల విద్యార్థులు బాల ఉపాధ్యా యులు క్లాస్‌రూంలో బోధన చేశారు. జవాహర్‌లాల్‌నెహ్రూకు చిన్నపల్లలన్న చాల ఇష్టం కనుక 14నవంబర్‌ను బాలల దినోత్సవంగా జరుపు తారన్నారు. క్లాస్ రూంలో ఉపాధ్యా యులు పాఠ్యాంశాలు బోధిస్తున్నపుడు శ్రద్ధగా వింటూ డౌట్స్ నివృతి చేసుకోవడానికి ప్రశ్నిం చాలని అన్నారు. గొప్పనాయకులను ఆద ర్శంగా తీసుకో వాలని సూచించారు.ప్రతి విద్యార్థి మంచి విద్యను అభ్యసించి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఆద్యాపకులు టి. అరుణ్, కరుణాకర్, ఆర్. తిరుపతి,వై తిరుపతి, సిహెచ్.పవన్, జి.సు నీత, జి.రీనా, నాగజ్యోతి, మణితిరుపతి, ఇ. రేణుక, పి. రేణుక, జయశీల, లావణ్య, శిరీషా,ప్రతిభ, తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

# రక్తదానం చేసిన గోవులకొండ శ్రీనివాస్

చొప్పదండి ప్రభాతవార్త:



కరీంనగర్ చల్మెడ ఆసుపత్రిలో చొప్పదండి స్థానికులకు సర్జరినిమిత్తం అత్యవసర సమయంలో రక్తదానం అవసరం కాగా పట్టణానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోవులకొండ శ్రీనివాస్ తన బి పాజిటివ్ రక్తాన్ని 8వ సారిగా రక్తదానం చేసి విలువైన ప్రాణాలను కాపాడారు. అనంతరం బొమ్మకల్ గ్రామానికి చెందిన అంబుల సతీష్ అనే వ్యక్తి ఏ బి నెగిటివ్ రక్తాన్ని ఇచ్చి విలువైన ప్రాణాలను కాపాడారు. ఎంతో అరుదైన ఎబి బ్లడ్‌గ్రూప్ రక్తదానం చేసిన మహేష్‌ను, శ్రీనివాస్ బ్లడ్ డోనేషన్ మోటివేటర్ సోషల్ ఆక్టివిస్ట్, లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి వైస్ ప్రెసిడెంట్ లయన్ గొల్ల నరేష్ అభినందించి ప్రతి ఒక యువకుడు మూడ నెలలకు స్వచ్ఛందంగా ముందుకి వచ్చి రక్తదానం చేసి విలువైన ప్రాణాలను కాపాడాలని కోరారు.

# ప్రతి ఒక్కరు ఓటు విలువనుగుర్తించాలి

చెన్నారావుపేట, నవంబర్ 14, ప్రభాతవార్త



విద్యార్థులు యువకులు మహిళలు వయోజనులు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఓటు హక్కు యొక్క విలువను గుర్తించాలని ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం జయ అన్నారు. స్థానిక పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం ఓటరు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అలాగే ఓటు హక్కుపై చర్చ కార్యక్రమం కొనసాగించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఓటు హక్కు వజ్రా యుదం లాంటిదన్నారు. సమర్థులను ఎన్నుకు నేందుకు ఓటర్లు ప్రలోభాలు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. దేశాన్ని పాలించే నేతల రాత ఓటరు చేతిలో ఉంద న్నారు. ఇందుకు విద్యార్థులు తమ తల్లిదండ్రు లకు ఓటు హక్కులపై అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఉపాధ్యాయురాలు మాధవి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన డ్రాయింగ్ వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్‌కుమార్, అసెంబ్లీ నియోజకవర్గ మాస్టర్ ట్రేనర్ పిన్నింటి బాలాజీ రావు, ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, శశిధర్, మమత, మాధవి, మోహన్ రావు, కృష్ణ, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# వీణాధరిలో బాలల దినోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రను పోషించి తమ తోటి విద్యార్థులకు పాఠాలను బోధించి తమ ప్రతిభను ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.తదనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ బాలల దినోత్సవ ప్రాముఖ్యతను, బాలల హక్కులను గురించి వివరించారు.విద్యార్థులను ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయునితోపాటు ఉపాధ్యాయులు ఆంజనేయులు, మల్లేశం, చంద్రశేఖర్, మహేందర్, మధుసుదన్, శైలజ, సత్యనారాయణరెడ్డి, సీమాతబస్సు, సరిత, కవిత, దీపిక, సాహితి, అనూష, లావణ్య, సుప్రియ, సువర్ణ, సౌమ్య, తేజ, లక్ష్మిమాల, విద్యార్థులు పాల్గోన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది

దుగ్గొండి, నవంబర్ 14, ప్రభాతవార్త

క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దారుద్యం పెంపొందుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు భద్రమ్మ అన్నారు. మండలంలోని మల్లంపల్లి హైస్కూల్ విద్యార్థులు ఈ నెల 1వ తేదిన జేఎస్ఎస్ హన్మకొండలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలికల కోకో పోటీల్లో జీ.సాయితేజ, ఎన్ అశ్విని అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి కోకో పోటీలు ఈ నెల 15, 16, 17వ తేదిల్లో మెదక్ జిల్లాల్లోని తుఫ్రాన్‌లో జరుగుతాయన్నారు.

# కాస్టోబాల్ గేమ్ మెంబర్‌కు ఘనంగా సన్మానం

గంగాధర,ప్రభాతవార్త.



ఇండియా తరుపున కాస్టోబాల్ గేమ్ ఆట ఆడి దాయిలాండ్ ,శ్రీలంకలపై గెలిచి ట్రినేషన్ ఇంటర్‌నేషనల్ చాంపియన్‌షప్ కైవసం చేసుకున్న వివేకనందా పూర్వ విద్యార్థి ఎడవెల్లి అనిల్‌కుమార్‌ను లయన్సుక్లబ్, వివేకానందా విద్యాలయం యాజమాన్యం సంయుక్తంగా మంగళవారం ఘనంగా సన్మానించారు.గ్రామీణప్రాంతం నుండి ఇంటర్‌నేషనల్‌లో చాంపియన్‌షప్ కైవసం చేసుకోవడం గర్వంగా ఉందని లయన్సు క్లబ్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వివేకానందా కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి,డైరెక్టర్ అనంతరెడ్డి,నర్సింగారావు,లయన్సుక్లబ్ సభ్యులు ఆళ్ళ విజేందర్‌రెడ్డి,ఇప్పలపెల్లి శంకరయ్య,ఉడుత శ్రీనివాస్,పోలు సమ్మయ్య, వేముల మల్లేశం,రావుల సతీష్,గండేవేణి రాజు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట పిఏసిఎస్‌లో ఘనంగా సహకార వారోత్సవాలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పిఏసిఎస్ పరిధిలోని రైతులకు జమ్మికుంట పిఏసిఎస్ మెరుగైన సేవలు అందిస్తుందని జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ అన్నారు. జమ్మికుంట పిఏసిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక సహకార సంఘం 70వ వార్షికోత్సవం సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ మాట్లాడుతూ జమ్మికుంట ప్రాథమిక సహకార సంఘం సొసైటి పరిధీలో జమ్మికుంట పట్టణం మోత్కులగూడెం మాచనపల్లి, జగ్గయ్యపల్లి, ఎడ్లపల్లి, ఆబాది జమ్మికుంట, పెద్దంపల్లి, రంగమ్మపల్లి, కేశపురం గ్రామాలు విలీనమై ఒక సొసైటిగా ఏర్పడ్డాయని అన్నారు. వైస్ చైర్మన్ మామిడి తిరుపతి రెడ్డి, జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, సిఈవో ఒజ్జ రవీందర్, సొసైటి సిబ్బంది తిరుపతి, దేవేందర్, సొసైటి డైరెక్టర్లు మిరుపాల తిరుపతి రావు, రాజయ్య, తిరుపతి, లింగారావు, శ్రీలత, పింగిళి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కథలే జీవితాన్ని తీర్చిదిద్దుతాయి : ప్రధానోపాధ్యాయులు ఎడ్ల భిక్షం

చండూరు,14నవంబర్,ప్రభాతవార్త: కథలు విద్యార్థులలో విలువలను పెంపొందించడమే కాకుండా వారి జీవితాలను తీర్చిదిద్దుతాయని ప్రధానోపాధ్యాయులు ఎడ్ల భిక్షం అన్నారు. మంగళవారం చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాల సాహితి వేత్త ఆంగ్ల ఉపాధ్యాయుడు బుచ్చిరెడ్డి రాసిన బంతిపూలు,బాలల కథలను పిల్లలచే ఆవిష్కరింపజేసి మాట్లాడారు. చిన్నతనంనుండే ఇటువంటి కథలను చదవడంవల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు. రజువిత బుచ్చిరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి ప్రవర్తన కలిగిన పౌరులుగా ఎదిగేందుకు కథలు ఎంతగానో దోహద పడతాయని,ప్రతి రోజు గ్రంథాలయ పీరియడ్‌లో విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని కోరారు. విద్యార్థులు మాట్లాడుతూ మాచేతులమీదుగా ఆవిష్కరించడం జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేమని అన్నారు. పుస్తకంలోని కథలను తెలుగు ఉపాధ్యాయులు జి.అలివేలు సమీక్షిస్తూ బుచ్చిరెడ్డి సార్ రాసిన బంతిపూలు కథలు చాలా బాగున్నాయని, ప్రతి కథకు ఆకర్షణీయమైన బొమ్మలు



ఉన్నాయని పేర్కొన్నారు. బడిలో బలగం, అమ్మకోసం, నక్కమోసం , మొత్తం 21 కథలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మమత , వాసంతి, సైదులు, వెంకటేశ్వర్లు, నరసింహరెడ్డి, , నరసింహారావు, నాగశ్రీ,విజయలక్ష్మి,భార్గవి, సోఫియా, సరిత, శైలజ, రేణుక, డాన్స్ మాస్టర్ స్వామి ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జవహర్‌లాల్ నెహ్రూ 134వ జయంతి

### ...ఘనంగా బాలల దినోత్సవం

దేవరకొండ,14నవంబర్,ప్రభాతవార్త: దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌విటి , ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్ , కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్ , స్పోర్ట్స్ అసోసియేషన్ సిబ్బందితో కలిసి జవహర్‌లాల్ నెహ్రూ 134వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్‌లాల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షుడు ఎన్‌విటి మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల నెహ్రూ 1889 నవంబర్ 14న అలహాబాద్‌లో జన్మించారని , అతను గులాబీలను, చిన్నారులను చాలా ఇష్టపడేవారని అన్నారు. స్వాతం



త్ర్యం కోసం ఎంతో పోరాడారని, అలాంటి మహనీయులను మరువరాదని, వారి జయంతి, వర్ధంతిలను తప్పనిసరిగా నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్‌గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్ కృష్ణవేణి టాలెంట్‌స్కూల్ డైరెక్టర్ రాజకుమార్‌రెడ్డి శేఖర్, రాజ్‌కుమార్, వెంకట్,గ్రీన్ క్రాస్ శేఖర్, డ్యాన్స్ మాస్టర్ జగన్,రగ్బీజిల్లా సెక్రటరీ పృధ్వి, రమేష్,పిఈటి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సిబ్బంది వెంకటరాములు, మహేందర్, పిఈటి రజిత, లీలావతి, రమేష్,సందీప్, పాఠశాల విద్యార్థులు, క్రీడాకారులు , కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సదరు ఉత్సవాలు

బీబీనగర్, నవంబర్ 14 ప్రభాతవార్త



బీబీనగర్ మండల కేంద్రంలో యాదవ యువకుల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి సదరు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా మహాసభ అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్, సేవాదళ్ అధ్యక్షులు ఎండి.మోహిన్, కాసుల రఘునందన్‌గౌడ్, ఎలుగల నరేందర్, నరసింహారెడ్డిలు హాజరయ్యారు.

# దైవచింతనలో మానసికప్రశాంతత

### -సతీష్ గురు మూర్తి

చింతపల్లి ప్రభాతవార్త:



దైవ చింతనలో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఇండియన్ రెవెన్యూ సర్వీస్ ఆఫీసర్, దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాల ఎన్నికల వ్యయ అధికారి సతీష్ గురుమూర్తి అన్నారు. మంగళవారం చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయి సన్నిధి, దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ సిబ్బంది ఆయనను ఘనంగా శాలువాతో సన్మానించి, సాయి చిత్రపటాన్ని అందజేశారు. వారి వెంట డిటి అర్షద్, ఆర్ఐ యాదయ్య, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చిట్యాల రూరల్,నవంబర్ 14, ప్రభాతవార్త: జాతీయ రహదారిపై ఆగి ఉన్న ట్యాంకర్‌ను ద్విచక్ర వాహనం ఢీకొట్టిన ఘటన ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చిట్యాల మండలం వెలిమినేడు శివారులో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా ఆత్మకూరు (ఎస్) మండలం, తుమ్మలపెన్‌పహాడ్ గ్రామపంచాయతీ పరిధిలోని కిష్టసముద్రంకు చెందిన



సల్లగుండ్ల సైదులు సోమవారం రాత్రి హైద్రాబాద్ నుంచి తన స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. ఈక్రమంలో చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామశివారుకు రాగానే జాతీయ రహదారిపై అజాగ్రత్తగా నిలిపి ఉంచిన పాల ట్యాంకర్‌ను వెనుక నుంచి వేగంగా ఢీకొట్టాడు. దీంతో ద్విచక్ర వాహనంపై ఉన్న సల్లగుండ్ల సైదులు (33)కు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వానికి తరలించారు. మృతుడి భార్య నిర్మల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు.

# బిసి గురుకులంలో ఉపాధ్యాయ దినోత్సవం

నాగార్జునసాగర్, నవంబర్14, ప్రభాతవార్త: నాగార్జునసాగర్ బిసి గురుకుల పాఠశాలలో నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ప్రిన్సిపల్ రజనీకాంత్ ఆయన చిత్ర టానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠశాల విద్యార్థులకు పాఠాలను బోధించారు. అనంతరం విద్యార్థులు సమావేశంలో పాల్గొని వారి బోధన అనుభవాలను సమావేశంలో అందరితో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏటిపి రమేష్, నరేష్, నాగరాజు, సురేష్, గాయత్రి, చంద్రకళ, సైదమ్మ, మంగ తదితరులు ఉన్నారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 14: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన అనుముల మండలం పంగవానికుం వద్ద మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరా ల్లప్రకారం పెద్ద వూర మండడలం పర్వేదుల, సుద్దభావితండా గ్రామానికి చెందిన చెందిన రమావత్ బాలు అనే యువకుడు హాలియాలో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభకు హాజరై



తిరుగ ప్రయాణంలో బైక్‌పై వెళ్తుండగా ప్రమాదానికి గురయ్యాడు. ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టడంతో బాలు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మరొక యువకుడికి తీవ్ర గాయాలు కావడంతో దగ్గరలో ఉన్న అస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుతొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. శోభన్‌బాబు తెలిపారు.

# ఘనంగా బాలల దినోత్సవం

చండూరు,14నవంబర్,ప్రభాతవార్త: స్థానిక సన్‌షైన్ పాఠశాలలో చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్ర పటానికి పూలమాలవేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ నెహ్రూ బాలలకోసం తన అమూల్యమైన సమయాన్ని కేటాయించే వారని అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో తలి దండ్రులు వారి పిల్లలతో కొంత సమయాన్ని




గడపాలని, విద్యార్థిని ,విద్యార్థులతో కలిసి ఆనందంగా ఉండాలన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు స్వాతంత్ర్య సమర యోధులు, భరతమాత, సైనిక వేషధారణలతో , సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ, ప్రిన్సిపాల్ రవికాంత్, లతీఫ్ పాషా, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గాంధీజిలో ఘనంగా నెహ్రూ జయంతి

చండూరు,14నవంబర్,ప్రభాతవార్త:



బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం గాంధీజీ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు , గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల ఆధ్యాపకులు డైరెక్టర్ సరికొండ వెంకన్న, పాలకూరి కిరణ్, బోడ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాన్వాయ్ చెక్ చేసిన పోలీసులు

మునుగోడు నవంబర్ 14 ప్రభాతవార్త: ఎన్నికల నిర్వహణలో చెక్‌పోస్ట్ ల వద్ద నిర్వహించే తనిఖీలో మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాన్వాయ్‌ని గూడపూ ర్ చెక్ పోస్టులో ఆపి పోలీసులు తనిఖీ చేశారు. మంగళవారం మండల పరిధిలోని కొరటికల్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వెళుతున్న రాజగోపాల్‌రెడ్డి కాన్వాయ్‌ని ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున వీడియో సర్వేలెన్స్ టీం అధికారులు తనిఖీని వీడియో రికార్డింగ్ చేశారు.



# ప్రారంభమయిన కార్తీక మాసోత్సవాలు



నార్కట్‌పల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త

పరమపావనమైన కార్తీక మాసోత్సవాలు మండల కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీశ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి.మంగళవారం కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ అర్చకత్వంలో ప్రారంభమయిన ఎత్సవాలలో భాగంగా తెల్లవారుఝామునే స్వామి వారికి పంచా మృతాభిషకములకు అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొని నిర్వహించారు. అభిషేకములు, అలంకరణల ఆద్యంతం మహిళలు స్వామి వారి పరిపరి విధాలుగా ఒలుచుకుంటూ పారవశ్యంతో స్వామి వారిని స్థుతిస్తూ భజనలు, భక్తి పాటలు ఆలపించారు.ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.కార్తీక మాసంలో స్వామి వారిని ప్రాత: ప్రదోష కాలంలో కొలుచుకుని కార్తీక దీపారాధన చేసి కొలిచిన వారి కోరికలు తప్పక తీరుస్తారు అని ఆలయ ప్రధానార్చకులు అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పూజాకార్యక్రమాలలో పాల్గొనాలని ఆయన కోరారు. ఆలయంలో ప్రతి సోమవారం పంచామృతాభిషేకములు నిర్వహిస్తామని కార్తీక మాసంలో ప్రతి రోజు అభిషేకములు నిర్వహిస్తామని ఆలయ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

నార్కట్‌పల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త

మండలంలోని 33 కెవి నక్కలపల్లి, నెమ్మాని, అక్కెనపల్లి ఫీడర్‌లో చెట్లు కోమ్మలు తొలగించడం కొరకు నెమ్మాని, నక్కలపల్లి, అక్కెనపల్లి, అమ్మన బోలు సబ్‌స్టేషన్‌లకు సంబంధించిన గ్రామాలకు వద్యుత్ సరఫరాలో నేడు ఉదయం 7 గంటల నుండి 1 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కావున ఆయా గ్రామాల వారు సహకరించాలని విద్యుత్ శాఖ మండల సహాయ ఇంజనీరు కే.చంద్రశుఖర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## క్రీడాకారుల ఎంపిక

నార్కట్‌పల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త



అంతర్ విశ్వవిద్యాలయ క్రీడా పోటీలకు ఎంపికలో భాగంగా హైద్రాబాదు వేదికగా ఎల్బీనగర్ స్టేడియంలో బాక్సింగ్, కులీ కుతుబ్ షా స్టేడియంలో జూడో మరియు కుస్తీ పోటీల్లో ఎంజియుకు ప్రాతినిధ్యం వహించనున్న క్రీడాకారుల ఎంపిక చేపట్టారు. కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రవి ఎంపికలను ప్రారంభించారు.బాక్సింగ్ కు సంబంధించి మొత్తం 13 కేటగిరిల్లో 13 మంది పురుషులు, 12 మంది మహిళలను , రెస్లింగ్/కుస్తీలో మొత్తం 10 కేటగిరీల్లో 25 మంది క్రీడాకారిణులు, జూడోలో కేవలం పురుషులు మాత్రమే ఎంజియుకు ప్రాతినిధ్యం వహించనున్నారు.ఈ మూడు క్రీడాంశాలలో ఎంపికైన విద్యార్థులు తదుపరి సౌత్ వెస్ట్ జోన్ లోని ఆయా విశ్వవిద్యాలయాల వేదికగా జరిగే పోటీల్లో ఎంజియు ప్రాతినిధ్యం వహించనున్నారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా॥ఉపేందర్ రెడ్డి, అధ్యాపకులు డా॥మురళి,డా॥శ్రీనివాస్ రెడ్డి ఇతర కళాశాలల పీడీలు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు కేరాఫ్‌గా పాల్వాయి నుండి నాంపల్లికి వెళ్ళే రోడ్డు

గుర్రంపోడ్, నవంబర్ 14, ప్రభాతవార్త:



ప్రతి రోజు నాంపల్లినుండి పాల్వాయికి పదుల సంఖ్యలో వాహనాలు ప్రతి రోజు ఈరోడ్డు మీద వస్తూపోతూ ఉంటాయి. రోడ్డుకు మూలమలుపులు ఎక్కువగా ఉండడం మరియు రోడ్డు ఇరువైపులా గానుగ చెట్లు పెద్దగా అయి రోడ్డు మొత్తం మూసుకుపోయింది. మరి విపరీతంగా శాఖాజపురం ఎక్స్ రోడ్డు నుండి పాల్వాయి గ్రామ వకు రోడ్డు చెట్టు కొమ్మలు మూసుకుపోవడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాన్ని గమనించకపోవడం వల్ల పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. గత కొన్ని రోజుల క్రితం కారు బైకు ఢీ కొట్టుకోవడం వల్ల వాహనదారులకు తీవ్ర గాయాలు అయ్యాయి. కాబట్టి ఈదారి గుండా వెళ్ళే పలు వాహనాల వాళ్ళు భయం భయంగా వెళ్ళవలసి వస్తుంది. ఇప్పటికైనా గ్రామపంచాయతీ పరిధి ఉన్న పొలిమెర వరకు ఆ గ్రామ సర్పంచ్ రోడ్డు వెంబడి మూసుకుపోయిన కొమ్మలను సిబ్బంది ద్వారా తొలగించాలని వాహనదారుడు వేడుకుంటున్నారు.

## కార్తీక మాసం ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త

హరునికి అత్యంత ప్రీతి కరమైన కార్తీక మాసం ప్రారంభమయిన నేపథ్యంలో నార్కట్‌పల్లి హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ బెల్లి వెంకన్న గురుస్వామి మరియు అయ్యప్ప మాలాధరులు ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగుట్ట శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పరమశివుని కృపతో అందరూ సుఖ సంతోషాలతో మెలగాలని ఆయన కోరుకున్నారు.



## కార్తీకమాపోత్సవాలలో భాగంగా ప్రతీరోజు అభిషేకములు

నార్కట్‌పల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త




పరమేశ్వరుని అత్యతం ప్రీతికరమైన కార్తీక మాసోత్సవాలను అన్ని దేవాలయాలలో కూడా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మండల కేంద్రం లోని ఈ పోతులూరి వీర బ్రహే ్మంద్రస్వామి దేవాలయంలో కార్తీక శోభ ప్రారంభమయ్యింది. ఉత్సవాలలో భాగంగా దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ దపాలతో అందంగా అలంకరించారు. కార్తీక మసోత్స వాలలో భాగం గా మంగళ వారం సాయంత్రం ఆకాశదీపం కార్య క్రమాన్ని నిర్వ హించారు. ఈ నెల 14 ననుండి డిసెంబర్ 12 అమావాస్య వరకు దేవాలయంలో ప్రతిరోజు ప్రదోష సమయం అనగా సాయంమత్రం 6 ఉండి 7 గంటల వరకు కాశినాధుని భక్తులచే స్వయంగా స్వామి వారికి పంచా మృతాభిషేకములు నిర్వహించబడును కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు, నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఈనెల 20న జరిగే ఈపిఎస్ 95 పెన్షనర్ల సమావేశాన్ని విజయవంతం చేయండి


వర్కింగ్ ప్రసిడెంట్ నార్ల రామదాసు

నాగార్జునసాగర్, నవంబర్ 14, ప్రభాతవార్త:చీ

హైద్రాబాదులో నవంబర్ 20న జరిగే అఖిలభారత ఎంప్లాయిస్ పెన్షన్ పోరాట కమిటీ నిర్వహించే సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ కమిటి రాష్ట్ర అధ్యక్షులు నార్ల రామదాసు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెన్షనరు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్క పెన్షనర్‌కు రూ. 7500లు డిఏను చెల్లించాలన్నారు. నేటి కాలంలో ప్రైవేట్ సంస్థలలో పనిచేసిన ఉద్యోగులు చాలి చాలని పెన్షన్‌లతో ఇబ్బందులు పడుతున్నారు. వీరందరి పక్షాన మా కమిటి పోరాడుతుందని అన్నారు. నాగార్జునసాగర్‌లో నిర్వహించిన పెన్షనర్ల సమావేశాన్ని విజయవంతం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సామా రామ్‌రెడ్డి, రమాకాంత్, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చిట్టి దంతాల సంరక్షణ...

నార్కట్‌పల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త




కామినేని దంతవైద్యశాలలో బాలల దినోత్సవం సందర్భంగా నవంబర్ 14 వ తేదీన డిపార్ట్‌మెంట్ ఆఫ్ పిడియాట్రిక్ మరియు ప్రివెంటివ్ డెంటిస్ట్రీ విభాగం వారు చిన్న పిల్లల పంటి సంరక్షణార్థం జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహనకై నాటక ప్రదర్శన జరిపారు.పేషంట్స్‌కి "జీరో క్యావిటీస్ " మరియు " బెస్ట్ స్మైల్" అవార్డులు బహుకరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా॥పి.మహేశ్, డిపార్ట్‌మెంట్ హోచ్‌ఓడి డా॥రాజేంద్ర రెడ్డి, ప్రొఫెసర్ డా॥ ఎమ్ కిరణ్మయి, అసెస్టెంట్ ప్రో డా॥డి.లలితేవి మరియు పిజి, యుజి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మైబూబ్ సుభాని దర్గా గంధం ఊరేగింపు

నాగార్జునసాగర్, నవంబర్14, ప్రభాతవార్త:



పైలాన్ కాలనీలోని మైబూబ్ సుభాని దర్గా గంధం ఊరేగింపు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహబూబ్ సుభాని దర్గా నిర్వాహకులు భాషా మాట్లాడుతూ డ్యాం సమయంలో ఈ మహబూబ్ సుభాని దర్గాను ఏర్పాటు చేయడం జరిగిందని ఆనాటి నుండి ఈదర్గా వద్ద ప్రతి సంవత్సరం ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ఏడాది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థనకు నిర్వహించామని తెలిపారు. రఫీ యూసఫ్ తదితరులు ఉన్నారు.

## పిట్టలగూడెం మైనార్టీ కళాశాలలో ఘనంగా బాలల దినోత్సవం

**గుర్రంపోడ్, నవంబర్ 14, ప్రభాతవార్త:** పిట్టలగూడెం గ్రామంలో గల మైనార్టీ జూనియర్ కళాశాలలో బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ ఫారూఖ్ నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. నెహ్రూ ఆశయ సాధనకు ప్రతి విద్యార్థి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సరిత, శ్రీనివాస్, విజయ్, సైదులు, పిఈటి జావిద్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని పరిశీలించిన పరిశీలకుడు

మంథని - ప్రభాతవార్త

మంథని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని మంగళవారం రాష్ట్ర ఎన్నికల జనరల్ పరిశీలకులు సిఎన్ శ్రీధర్, కేంద్ర వ్యయ పరిశీలకులు సునీల్ శ్రీవాత్సవ సందర్శించారు. మంథన అసెంబ్లీ నియోజకవర్గమునకు సంబంధించిన ఎన్నికల నిర్వాహణ ఏర్పాట్లను, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితా, ఓటర్ల స్లిప్పులు పంపిణి, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్ల గురించి రిటర్ని ంగ్ అధికారితో సమీక్షించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు శ్రీధర్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన ఏమైన ఫిర్యాదులు చేయదలచినవారు ఎన్నికల పరిశీలకుల మొబైల్ 8125684450కు ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో




తాహసీల్దార్ రాజయ్య, మీడియా నోడల్ అధికారి తూము రవిందర్, ఎన్నికల డిటి సంతోష్‌సింగ్ ఉన్నారు.

## గుంజపడుగు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

మంథని రూరల్ - ప్రభాతవార్త



బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని గుంజపడుగు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం ఘనంగా బాలలదినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో స్వయం పాలనా దినోత్సవాన్ని పాటించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యాభోదన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్తులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని ఉపాధ్యాయులే భావి సమాజస్థాపనకు నిర్మాతలు అని భవిష్యత్తులో ఉపాద్యాయ వృత్తినే ఎంచుకుంటామని తెలిపారు. ఉపాధ్యాయులు మాటా్లడుతూ నిష్కలమైన స్నేహపరిమళాలు వెదజల్లే బాల్యం చాలా విలువైనదని అన్ని రకాల నైపుణ్యాలు నేర్చుకోవటంతో పాటు ఆట పాటలతో బాల్యాన్ని ఆనందంగా గడపాలని బాల్యం తిరిగి రాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు శివలీల, ఉపాధ్యాయులు కర్రు సురేష్, పోచయ్య,సంగీత, స్వామి, అపర్ణ, వామన మూర్తి, మాదురి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

మంథని - ప్రభాతవార్త



బారతదేశ తొలి ప్రధాని దివంగత జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను మంగళవారం మంథనిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంథని పట్టణంలోని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారె నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈసంద్భంగా వారు మాట్లాడుతూ నెహ్రూ చూపిన మార్గంలో అందరు నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ డివిజన్ కాంగ్రెస్ మీడియా ఇంఛార్జి ఇనుముల సతీష్,కౌన్సిలర్ పెంద్రు రమ సురేష్‌రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్, అక్కపాక సది, పర్శవేన మోహన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ల ఉపసంహరణ

మంథని - ప్రభాతవార్త

మంథని అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్లు వేసిన వారిలో గురువారం ఇద్దరు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమ నాయక్ తెలిపారు. ఉపసంహారించుకున్న వారిలో యుగ తులసి పార్టీ అభ్యర్థి మాచిడి సుజిత్ గౌడ్, స్వతంత్ర అభ్యర్థి నాగినేసి జగదీశ్వర్‌రావు ఉన్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## మల్యాల ఆల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

మల్యాల, ప్రభాత వార్త:




భారత ప్రథమ ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం స్థానిక మల్యాల ఎక్స్ రోడ్ లో గల ఆల్ఫోర్స్ ఎన్ఎస్‌వి పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి చాచా నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి అనంతరం మాట్లాడుతూ.... ప్రపంచంలో భారతదేశం యొక్క కీర్తి పతాకాన్ని నలుమూలల చాటి చెప్పిన నెహ్రూ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు. చిల్డ్రన్ డే సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు అందరూ వివిధ రకాల దుస్తులను ధరించి పాఠశాలకు హాజరై ఉపాధ్యాయుల యొక్క పాత్రలు ధరించి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. ఉత్తమంగా బోధించినటువంటి విద్యార్థులకు, ఉపాధ్యాయులు మార్కులను కేటాయించి వారికి తగిన బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## సాయి శ్రీనివాస విద్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవం

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంలోని సాయి శ్రీనివాస విద్యాలయంలో మంగళవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాలలో పలువురు విద్యార్థులు తాము రూపొందించిన ట్రాఫిక్ రూల్స్, బ్లడ్ డొనేషన్, సేవ్ నేచర్, సేవ్ వాటర్ తదితర అంశాలపై ప్రాజెక్టు వర్కులపై ప్రదర్శన నిర్వహించారు. అంతేకాకుండా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాల థయానంద్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉపాధ్యాయులుగా మారి విద్యా బోధనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులను ప్రదానం చేశారు.

## గాయత్రి జూనియర్ కళాశాలలో బాలల దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.




పెద్దపల్లిలోని గాయత్రి జూనియర్ కళాశాలలో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 10న నిర్వహించిన వ్యాస రచన పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన టి.నాగశయన్, ఎం.మణిదీప్, జి.విఘ్నేశ్వరలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఎల్లంకి శ్రీనివాస్ విద్యార్థులనను అభినందిస్తూ, ఉన్నత లక్ష్యాల కోసం సాధన చేయాలని, భవిష్యత్ నిర్మాతలు బాలలేనని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు శాస్త్ర విజ్ఞానాన్ని సరైన పద్ధతిలో వినియోగించుకొని, సన్మార్గంలో క్రమశిక్షణతో భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు సంబంధించిన అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.




భారత తొలి ప్రధాని జవహార్ లాల్ నెహ్రు జయంతిని పురస్కరించుకొని గోదావరిఖని మార్కండేయకాలనీలోని అంగన్‌వాడీ సెంటర్ 4లో అంగన్‌వాడీ టీచర్ బి.మణెమ్మ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి చాచా నెహ్రు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి చిన్నారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంల ఆయా ఎస్.లావణ్యతోపాటు చిన్నారుల తల్లిదండ్రులున్నారు.

# ఓట్ల కోసం.. గ్రామాలపై రాజకీయ పార్టీల దండు.. ప్రజలకు పనినష్టం



## వరి కల్లాలపై వానరుల దండు.. పంట నష్టం








**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది వివిధ రాజకీయ పార్టీల నేతల దండు మంది.. మార్బాలం.. ప్రచార హోరుతో గ్రామాలపై ఉదయం 7గంటల నుండి, రాత్రి 8గంటల వరకు ఏకదాటిగా సభలు, సమావేశాలు, రోడ్‌షోలు, పలకరింపులతో అన్ని రాజకీయ పార్టీల నేతలు ప్రజలు చేసే వ్యవసాయ పనులకు ఆటంకంగా మారి నష్టపరుస్తుండగా, అతివృష్టి.. ఆనావృష్టితో అంతంత మాత్రంగా చేతికి అంది వచ్చిన వరి పంటను కల్లాల వద్ద వరి ధాన్యాన్ని రోడ్లపై పోయగా, మూకుమ్మడిగా వానరులు ధాన్యంపై దాడులు చేస్తూ, పుష్టిగా బోంచేస్తున్నాయి. దీనితో రైతులకు అటు పనినష్టం, ఇటు చేతికి వచ్చిన పంట నష్టం జరుగుతుండడంతో రైతులు గ్రామాలలో గగ్గోలు పెడుతున్నారు. ఎన్నికలు.. అంటేనే గ్రామాలలో, పట్టణాలలో అబ్బో.. మహాకాష్టి గురూ అంటూ.. యువతి, యువకులు వాపోతున్నారు. 2021 ఆక్టోబర్‌లో జరిగిన హుజూరాబాద్ ఉప ఎన్నికను నియోజకవర్గంలో ప్రజలు ప్రతిరోజు గుర్తు చేస్తునే ఉన్నారు. ఆనాడు మూడు రాజకీయ పార్టీల అభ్యర్థులు ఒకరికంటే ఒకరు పోటీపడి, మూడు మాసాల పాటు ఈ ప్రాంత ఓటర్లకు తిన్నోల్లకు తిన్నంత, మద్యం తాగినోళ్లకు తాగినంత.. ఇచ్చి పుచ్చుకున్నోళ్లకు పుచ్చుకున్నంత.. ఆ రేంజులో ఆనాడు ఇక్కడ ఎన్నికలు జరగడంతో ఆ ఎన్నికను కళ్లార చూసిన ఈ ప్రాంత ప్రజలు నేడు జరుగుతున్న ఈ సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో అంత తడితడిగా.. అంత పొడి పొడిగా ఉండడంతో ప్రజలు రాజకీయ పార్టీల నేతల పట్ల కొంత మంది ఆసక్తి కనబర్చడం లేదు.. ఓటర్లను పక్కనపెడితే ఆయా రాజకీయ పార్టీలలో ప్రథమ, ద్వితీయ శ్రేణి నాయకులకు చేతిఖర్చులకు కూడా ఎవరి నుండి ఏమి అందకపోవడంతో ఎదురుచూపులు చూస్తున్నారు. అభ్యర్థులు సైతం ఆనాటి ఉప ఎన్నిక వేరు.. రేపు జరగబోతున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికలు వేరు అంటూ డబ్బును జారవిడవడంలో పోటీలో ఉన్న అభ్యర్థులు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. కేవలం ఏ రోజుకు ఆరోజు ప్రచారాలకు నెలరోజులకు ప్రచార రథాలకు, డిజె సౌండ్ సిస్టాలకు అంతంత మాత్రంగానే డబ్బు ఖర్చు చేస్తున్నారు. ఆమాదాన్‌గా తినడం గానీ, తాగడం గానీ, ఉప ఎన్నిక మాధిరిగా అలాంటి సీన్లు ఎక్కడ కనిపించడం లేదు. పోటీ చేస్తున్న అభ్యర్థులు బాగా చైతన్యవంతులైపోయి, అటు గ్రామాలలో, పట్టణాలలో వారు ప్రచారం చేసే క్షేత్ర పరిధిలో అంతంత మాత్రంగా డబ్బు ఖర్చు ప్రజలను పోగు చేస్తున్నారు. దీనితో అసలే వరి కోతల సీజన్ కావడం, దానికి తోడు దీపావళి లక్ష్మిదేవి నోములు, వ్రతాలు ఎక్కువ కుటుంబాలకు ఉండడంతో ప్రజలు పనులల్లో నిమగ్నం అవుతుంటే గ్రామాలకు రాజకీయ పార్టీల దండు వచ్చి ఒకరకంగా ఆటంకాలే కనిపిస్తున్నారని గ్రామాలలో రైతులు వాపోతున్నారు. మరో పక్క ఇప్పటికే కొన్ని ఏళ్ల కిందట అడవుల నుండి గ్రామాలకు వచ్చిన కోతులు (వానరులు) గ్రామాలపై పడి పూల మొక్కలు, కూరగాయాల మొక్కలు, పంట చేన్లు ఇష్టారాజ్యంగా నష్టపరుస్తునే ఉన్నాయి. వరికోతలు కోయగా వచ్చిన వరిదాన్యాన్ని అమ్ముకోవడానికి, కల్లాల వద్ద, రోడ్లపై రైతులు ఆరబోయటంతో వందల సంఖ్యలో కోతులు అనేక గ్రామాలలో వరి కల్లాలపై పడి గింజలను ఓలుచుకు తింటున్నాయి. దీనితో అటు గ్రామాలలో రాజకీయ పార్టీల నేతల తాకిడి వల్ల వ్యవసాయ పనులకు నష్టం వాటిల్లుతుంది. ఇటు వానరుల వల్ల చేతికి వచ్చిన ధాన్యం నష్టం వాటిల్లుతుండడంతో రైతులు చేసేదేమిలేక, ఆవేదనతో ముందుకు సాగుతున్నారు.

# ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్పు అందేలా ప్రణాళికలు రూపొందించాలి





### - జిల్లాలో పకడ్బందీగా అమలు పరచాలి
### - రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్పు అందేలా ప్రణాళికలతో కార్యాచరణను జిల్లాలో అమలు పరచాలని రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు.మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి,ఇతర రాష్ట్రస్థాయి అధికారులతో కలిసి వెబ్ క్యాస్టింగ్ నిర్వహణ,ఓటరు స్లిప్పుల పంపిణీ,తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు,కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహణకు సంబంధించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని దీనికి అవసరమైన మేరకు సిబ్బందిని సిద్ధం చేసుకోవాలని,స్థానికంగా అందుబాటులో ఉండే కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన యువతను వెబ్ క్యాస్టింగ్ కోసం వినియోగించుకోవాలని సూచించారు.ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఓటరు స్లిప్పులు అందలేదని గతంలో అనేక ఫిర్యాదులు ఉన్నాయని,వీటి నివారణ కోసం ఎన్నికల కమిషన్ ముందస్తుగా ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించిందని,పోలింగ్ కేంద్రాల వారిగా ఓటరు స్లిప్పుల ముద్రణ చేసి వాటి పంపిణీ పకడ్బంధీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఓటరు స్లిప్పుల పంపిణీ పర్యవేక్షణ కోసం నోడల్ అధికారిని నియమించాలని,ఓటరు స్లిప్పుల పంపిణీ అంశంలో పిర్యాదులు ఉంటే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,ఓటరు స్లిప్పుల పంపిణీ షెడ్యూల్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధులకు ముందస్తుగా తెలియజేయాలని,వివిధ రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఎజెంట్లను సైతం ఓటరు స్లిప్పుల పంపిణీలో భాగస్వామ్యం చేయాలని అన్నారు.ఓటరు స్లిప్పుల పంపిణీపై ప్రతి రోజు నివేదికలు సమర్పించాలని,ప్రతి ఒక్క ఓటరుకు తప్పనిసరిగా ఓటరు స్లిప్పు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఓటరు జాబితాపై వచ్చిన పిర్యాదులు,వాటిపై తీసుకున్న చర్యల వివరాల రిజిస్టర్‌లలో నమోదు చేయాలని అన్నారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులకు, వారి అనుచరులకు సి విజిల్ యాప్‌పై అవగాహన కల్పించాలని, సి విజిల్ యాప్‌ను విస్తృతంగా వినియోగించడం వల్ల పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు,ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అరికట్టేందుకు ఉపయోగపడుతుందని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ వెబ్ కాస్టింగ్ కోసం జెఎన్టీయు కళాశాల 500 మంది విద్యార్థులను వెబ్ కాస్టింగ్ కోసం ప్రతిపాదించామని వారందరికీ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించామని ప్రత్యేకంగా కోరడం జరిగిందని తెలిపారు.అనంతరం జిల్లాలోని రిటర్నింగ్ అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లందరికీ ఓటరు స్లిప్‌లు,ఓటరు గైడ్‌లను పంపిణీతో పాటు, సి విజిల్ యాప్‌ను ప్రతి ఒక్కరు డౌన్‌లోడ్ చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని,అందుకు షెడ్యూల్ సిద్ధంచేసి,ఉత్తర్వులు జారీ చేయాలని అన్నారు.పంపిణీ వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేసి,ఓటరు సంతకాలు వివరాలను సమర్పించాలని అన్నారు.రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని తెలిపారు. మోడల్, మహిళా, పిడబ్ల్యూడి యువతకు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాల్లో వసతులు, సౌకర్యాలు పరిశీలించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు నెంబరింగ్ చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో/రిటర్నింగ్ అధికారులు నరసింహ మూర్తి, రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు దేవరాజ్, నరేష్, ఎన్.భీమ్ కుమార్, ఈడిఎం మమత, తదితరులు పాల్గొన్నారు.

### పోలింగ్ పర్సస్ రెండవ విడత
# ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి
### - రెండు నియోజకవర్గాలకు పోలింగ్ సిబ్బంది కేటాయింపు



**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 14, ప్రభాతవార్త:** పోలింగ్ పర్సస్ రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ ముగిసింది. ఎన్నికల సాదారణ పరిశీలకులుగా డాక్టర్ జగదీష్ సోన్‌కర్, ఎన్నికల వ్యయ పరిశీలకులు మణిగండసామి, ఎన్నికల పోలీస్ పరిశీలకులు వినిత సాహు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సమక్షంలో మంగళవారం కలెక్టరేట్‌లో రెండవ విడత ర్యాండమైజేషన్ జరిగింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 728 మంది ప్రిసైడింగ్ అధికారులు, 739 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 1770 మంది ఓపిఓలు మొత్తం 3237 మందిని సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గాలకు కేటాయించారు. చివరగా జరిగే పోలింగ్ పర్సస్ మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియలో పోలింగ్ సిబ్బందిని పోలింగ్ బూతుల వారిగా కేటాయిస్తారు.

## నవంబర్ 20 వరకు
## అఖిల భారత సహకార వారోత్సవాల నిర్వహణ
### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నవంబర్ 14 నుంచి నవంబర్ 20 వరకు 70వ అఖిల భారత సహకార వారోత్సవాలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో 70వ అఖిల భారత సహకార వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశాన్ని 5 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల కోసం తయారు చేయడంలో సహకార సంస్థల పాత్ర అనే ముఖ్యమైన అంశంతో సహకార వారోత్సవాలను నవంబర్ 14 నుంచి 20 వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నవంబర్ 20వరకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి సి.శ్రీమాల, అసిస్టెంట్ రిజిస్ట్రర్లు ఎన్.వెంకటేశ్వర్లు, పి.సువర్ణ, కె.అనూష, సీనియర్ ఇన్‌స్పెక్టర్‌లు పి.సురేందర్ రెడ్డి, జి.రూప, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్‌జిల్లా చెక్‌పోస్టును తనిఖీ చేసిన జిల్లా ఎక్సైజ్ అధికారి




**మంథని - ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణలో భాగంగా మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామం వద్ద ఏర్పాటు చేసిన అంతర్‌జిల్లా చెక్‌పోస్టును మంగళవారం జిలా ్ల ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఆర్. మహిపాల్‌రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా సిబ్బందికి తగిన విధంగా సూచనలు చేశారు. అక్రమంగా మద ్యం తరలించకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట మంథని ఎక్సైజ్ సిఐ గురువయ్య, ఎస్సై సాయిరాం ఉన్నారు.



**అక్రమ మద్యం పట్టివేత:** మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామ శివారులో ఎక్సైజ్ సిబ్బంది రూట్ వాచ్ చేస్తుండగా గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన బూడిద దేవేందర్ అక్రమ మద్యం తరలిస్తుండగా పట్టుబడ్డాడని అతని పైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సిఐ గురువయ్య తెలిపారు.